నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 2, అక్టోబర్ 2023 16 పేజీలు



మంత్రి పర్యటన భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్.పి 8లో...

## నేడు ప్రగతి నివేదిక సభకు

# మంత్రి కేటీఆర్

- మంత్రి జగదీశ్‌రెడ్డితో కలిసి ఐటీ హబ్‌లు, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం చేయనున్న కేటీఆర్
- కోట్లాది రూపాయల పనులకు శంకుస్థాపన
- ఎన్‌జీ కాలేజ్‌లో ప్రగతి నివేదన సభ
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న భూపాల్‌రెడ్డి, కలెక్టర్, ఎస్పీ





**నల్లగొండ టౌన్, ప్రభాతవార్త :** రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో పర్యటనకు రానున్నారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం, బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాట్లు ముమ్మరం చేశాయి. ఎన్నికల హామీలో భాగంగా నల్లగొండను దత్తత తీసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.1,200 కోట్లతో జిల్లా కేంద్రం రూపురేఖలు మార్చేశారు. ఆ అభివృద్ధి పనుల్లో ఇప్పటికే కొన్ని అందుబాటులోకి రాగా, మిగతా వాటిని జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. మరో 912కోట్ల రూపాయల పనులకు శంకుస్థాన చేయనున్నారు. 2లో...

## నేడు సూర్యాపేట జిల్లాకు మంత్రి కేటీఆర్

- 517 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న మంత్రి
- 804 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ
- ఐటీ హాబ్, ఎస్‌టిపిఎఫ్ఎస్‌టిపి ప్లాంట్స్, మున్సిపల్ కాంప్లెక్స్ భవనాలు ప్రారంభం

8లో...

## ఆధ్యాత్మికతను నిలబెట్టిన ఘనత బ్రాహ్మణ సమాజానిదే ..



- మంచి పద్ధతుల్లో ఉండేందుకు ఆధ్యాత్మికత అవసరం
- మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి

8లో...

## సిఎంఆర్ షాపింగ్‌మాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే



2లో...

సందడి చేసిన సినీతార రాశీఖన్నా..
అంగరంగ వైభవంగా కొనసాగిన ప్రారంభ వేడుకలు



# నేడు ప్రగతి నివేదిక సభకు మంత్రి కేటీఆర్





మొదటి పేజీ తరువాయి

స్థానిక యువతకు సాఫ్ట్‌వేర్ కొలువులు అందించేందుకు నల్లగొండ లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఐటీ హబ్ ను ప్రారంభించనున్నారు. అనంతరం నల్లగొండ ఎన్‌జీ కాలేజీ మైదానంలో బీఆర్ఎస్ ప్రగతి నివేదన సభకు మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్నారు. ఆయా కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. మంత్రి కేటీఆర్ పర్యటను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలకు పిలుపునిచ్చారు.

### అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు...

రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ సోమవారం నల్లగొండ జిల్లాకు వస్తున్న సందర్భంగా అధికార యంత్రాంగం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నది. నల్లగొండ నియోజకవర్గాన్ని దత్తత తీసుకున్న సీఎం కేసీఆర్ సుమారు రూ.1200 కోట్లతో పట్టణ సుందరీకరణ చేపట్టిన విషయం తెలిసిందే. అందులో ఇప్పటికే పలు పనులు ప్రారంభం కాగా.. అక్టోబర్ 2న మంత్రి కేటీఆర్ మరో రూ.250 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. మరో 663 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఇందుకోసం జిల్లా అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నది. అనంతరం ఎన్జీ కళాశాల మైదానంలో బీఆర్ఎస్ ప్రగతి నివేదక సభను నిర్వహించనున్నారు.

### ప్రగతి సన్నాహక సమావేశం..

మంత్రి కేటీఆర్ రాక సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎన్జీ కళాశాల మైదానంలో ప్రగతి నివేదన సభ నిర్వహిస్తున్నది. సభ విజయవంతం చేసేందుకు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి వార్డుకు ఇద్దరు నుంచి ముగ్గురు ముఖ్య నాయకులతో కమిటీలు వేశారు. గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీతో కలిపి కమిటీలు వేసి జన సమీకరణ ఏర్పాట్లపై చర్చించారు. సభ స్టేజీ ఏర్పాట్లను నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి పర్యవేక్షిస్తున్నారు.

### వేగంగా ప్రారంభోత్సవాల కార్యక్రమాలు....

నల్లగొండ పట్టణ సుందరీకరణలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల నేపథ్యంలో మిగిలి ఉన్న పనులను శరవేగంగా చేపడుతున్నారు. మర్రిగూడ బైపాస్ నుంచి క్లాక్‌టవర్ సెంటర్ మీదుగా బస్టాండ్ వరకు రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, గ్రీనరీ పనులను ముమ్మరం చేశారు. మర్రిగూడ జంక్షన్ నుంచి బస్టాండ్ వరకు సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయడంతో విద్యుత్ కాంతులతో రోడ్లు ధగధగ మెరుస్తున్నాయి. డివైడర్లు, రోడ్లకు ఇరువైపులా ఫుట్‌పాత్‌కు రంగులు, డ్రైనేజీ పనులను మున్సిపల్ కమిషనర్ రమణాచారి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. నల్లగొండ అభివృద్ధి ఫలాలు ప్రజలకు తెలిసేలా హోర్డింగ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. క్లాక్‌టవర్ నుంచి బస్టాండ్ వరకు మొక్కలు నాటేందుకు సిద్ధం చేశారు.



### ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే,కలెక్టర్, ఎస్పీ...

ఐటీ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించబోయే అభివృద్ధి కార్యక్రమాలను నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, పర్యవేక్షించారు. సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో జరిగే ప్రగతి నివేదిక సభ ఏర్పాట్లను ఎస్పీ కే అపూర్వరావు పరిశీలించి పోలీస్ లకు పలు సూచనలు చేశారు.

## దళితుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే



**దేవరకొండ,1అక్టోబర్,ప్రభాతవార్త:** దళితుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం చందంపేట మండలం పాత తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీనుంచి దళితులు 50మంది ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరినవారికి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్‌తోనే దళితుల అభ్యున్నతి సాధ్యమని,వారి జీవితాలలో వెలుగు నింపాలని ప్రభుత్వం దళిత బంధు పథకం అమలు చేయడం జరిగిందని తెలిపారు.అంతేకాకుండా వారి సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని,ఆర్థిక రంగాలలో దళితుల ఆత్మగౌరవాన్ని అత్యున్నతంగా నిలిపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు.గత ప్రభుత్వాల హయాంలో అణచివేయబడ్డ దళితుల జీవితాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంనూతన వెలుగులు నింపుతుందని రవీంద్రకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, ఉపాధ్యక్షుడు యసాని రాజవర్ధన్‌రెడినడ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొందేటి మల్లారెడినడ, గణేష్ , తదితరులు పాల్గొన్నారు.

## వాస్తురత్న మామిడి సత్యనారాయణయాదవ్‌కు అరుదైన గౌరవం

**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రము వాస్తు సిద్ధాంతి, జ్ఞానరత్న అవార్డు గ్రహిత మామిడి సత్యనారాయణయాదవ్‌కు విశ్వజ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ వాస్తు రత్న అవార్డును ప్రధానం చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ విశ్వజ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ వరంగల్‌లోని హన్మకొండలో ఇటీవల నిర్వహించిన వైదిక జ్యోతిష్య సమ్మేళనంలో భద్రాచలం దేవస్థాన ప్రధాన అర్చకులు శ్రీపొడిచేటి సీతారామానుజచార్యులు వారి చేతులమీదుగా అవార్డు అందుకున్నట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కట్టడాలు, కూల్చకుండా వాస్తు దోషాలు సరి చేస్తున్న విధానాన్ని వాస్తుపరంగా తన సేవలను గుర్తించి సమస్త ఈ అవార్డును అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దైవజ్ఞ రత్న బహుగ్రంథ రచయిత శ్రీపుచ్చ శ్రీనివాసరావు, శ్రీకంచి కామకోటి సర్వజ్ఞపీఠ అస్థాన సిద్ధాంతి శ్రీలక్కవ వజుల విజయ సుబ్రహ్మణ సిద్ధాంతి, జ్యోతిర్మణి గోదవర్తి సంతప్‌కుమార్‌అప్పల చార్య, జ్యోతిష్య విశారద గ్రంథ రచయిత శ్రీపాలకుర్తి శ్రీకాంత్‌శర్మ తదితరులు అభినందించినట్లు తెలిపారు.

## మిర్యాలగూడలో సిఎంఆర్ షాపింగ్‌మాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు

-సందడి చేసిన సినీతార రాశీఖన్నా..అంగరంగ వైభవంగా కొనసాగిన ప్రారంభ వేడుకలు



**మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 1 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రాలలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సిఎంఆర్ షాపింగ్‌మాల్ 24వ బ్రాంచ్‌ని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అదివారం పట్టణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వస్త్ర ప్రపంచంలో రారాజు సిఎంఆర్ మిర్యాలగూడలో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. కార్పొరేట్ సంస్థల ఏర్పాటు వలన ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. సిఎంఆర్ సంస్థ మిర్యాలగూడ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.25లక్షల విరాళంగా ఇవ్వడం వల్ల సంస్థ వ్యవస్థాపకులు మావూరి వెంకటరమణకు కృతజ్ఞతలు తెలిపారు. సిఎంఅర్ అధినేత పౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ ప్రపంచస్థాయి వస్త్ర సౌరభం మిర్యాలగూడలో లభిస్తుందని, కుటుంబమంతా మెచ్చేలా తక్కువ ధరలకే నాణ్యమైన దుస్తులు అందుబాటులో ఉంటాయని సిఎంఆర్ మేనేజర్ డైరెక్టర్ మావూరి మోహన్‌బాలాజీ పేర్కొన్నారు. దివన్‌స్టాప్ షాప్ ప్రారంభ వేడుకల్లో సినీతార రాశీఖన్నా సందడి చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అన్ని ఫ్లోర్లు కలియ తిరిగి పలు మెడల్ చీర్లను ప్రదర్శించారు. ప్రముఖ సినీ నటుడు మిమిక్రి ఆర్టిస్ట్ శివారెడ్డి తన మిమిక్రీతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సినీ తారలను చూసేందుకు, కొత్తగా ఏర్పాటు చేసిన షాపింగ్‌మాల్‌లో ఆఫర్ల కోసం ప్రజలు భారీగా చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యామ్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.





## పేదల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి

– మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



**దొండవారిగూడెం(మిర్యాలగూడరూరల్),అక్టోబర్ 1 ప్రభాతవార్త :** పేదల అభ్యున్నతి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. అదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నివాసిత స్థలాలకు ఇండ్ల పట్టాలను లబ్దిదారులకు ఎమ్మెల్యే పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ 180 మంది లబ్దిదారుకలు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం కెసిఅర్ ప్రవేశపెట్టన అభివృద్ధి సంక్షేమ పథకాల ద్వారా మిర్యాలగూడ మండలం దొండవారిగూడెం గ్రామానికి ఇప్పటి వరకు రూ.11కోట్ల 7లక్షల 63వేల 659 నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, అర్డీఓ చెన్నయ్య, వైస్ఎంపిపి అమరావతి సైదులు, బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, సర్పంచులు ఎలకాని సుజాతరమణ, పాశం నర్సింహ్మారెడ్డి, ఎంపిటిసి పాశం హైమావతినర్సింహ్మారెడ్డి, ఏడుకొండలు, చింతల వెంకటేశ్వర్లు, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం







*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 1:*

స్వచ్ఛత హి సేవ 2023 కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఏక్ తారిక్ ఏక్ గంట శ్రమదాన్ కార్యక్రమాన్ని అదివారం హాలియా మున్సిపాలిటీలో అది కారులు నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపాలిటీలోని 12 వార్డులలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించి వార్డులో కొన్ని ప్రాంతా లను బస్టాండన, అంగన్‌వాడీ, స్కూల్ పరిసర ప్రాంతాలను ఎంచుకొని పుం ప్రముకులు, ప్రజలను భాగస్వాములుగా చేసుకొని క్లీనింగన డ్రైవింగ్‌లను నిర్వహించారు. అనంతరం మున్సిపాలిటీ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి మాట్లా డుతూ తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపాలిటీ వాహనంకు ఇవ్వాలని, పట్టణాన్ని చెత్త, ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చుకోవాలని కోరారు. అంతకు ముందు అధికారులు, సిబ్బంది, ప్రజలు ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ, మెప్మా, హెల్త్ సిబ్బంది, వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ అధ్వర్యంలో:** హాలియా మున్సిపాలిటీ 12 వార్డులో వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి వార్డు ప్రజలతో కలిసి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. పరిసరాలను, ఇంటి ముందు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్ మస్రత్, ఎన్విరాల్మెంట్ ఇంజనీర్ రవి, మున్సిపాల్ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ శోభయాత్రలో పాల్గొన్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 1:*



హాలియా మున్సిపాలిటీ 3వ వార్డులో సీకే యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని శోభయాత్రలో బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అదివారం పాల్గొన్నారు. ఈసందర్భంగా అయన వినాయకుని వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి అనంతరం శోభయాత్రలో పాల్గొన్నారు. ఈసందర్భంగా సీకేయూత్ నిర్వాహాకులు పాండు రంగారెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బుర్రి రాంరెడ్డి, సర్పంచ్ పమ్మి జనార్ధన్‌రెడ్డి, నాగెండ్ల కృష్ణారెడ్డి, ముస్తాఫా, బండి రమేష్, రాజేష్, నరేష్, భాను, అరవింద్‌రెడ్డి, రావులపాటి ఎల్లయ్య, పల్‌రెడ్డి లక్ష్మారెడ్డి, అనుముల కోటేష్, శివానందరెడ్డి, కూన్‌రెడ్డి సుదర్శన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సతీష్, శివశంకర్‌రెడ్డి, శ్యాంనాయక్, గాలి నరేందర్‌రెడ్డి, వెంకన్నయాదవ్, మోహన్‌పాషా, నిర్వాహాకులు తదితరులు పాల్గొన్నారు.

# భూపాల్‌రెడ్డికి ఎంఎల్ఏ టికెట్ ఇచ్చి పార్టీని ఆగం చేయొద్దు

## -బి ఫాం విషయంలో కెసిఆర్, కెటిఆర్ పునరాలోచన చేయాలి

## - నాకు టికెట్ ఇస్తే ధర్మభిక్షం చరిత్రను పునరావృతం చేస్తా



*నల్లగొండటౌన్ అక్టోబర్ 1 ప్రభాతవార్త*

నల్లగొండ నియోజకవర్గంలో స్థానిక ఎంఎల్ఏ భూపాల్‌రెడ్డి ఆగడాలు మితిమీరుతున్నాయని, బిఆర్ఎస్ పార్టీ నుండి భూపాల్‌రెడ్డికి టికెట్ ఇచ్చి పార్టీని ఆగం చేయొద్దని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఆర్‌కె.ఎస్. ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ కెసిఆర్‌కు, కెటిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం ఐటి శాఖ మంత్రి కెటిఆర్, జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి నల్లగొండ జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా పలు అంశాలను మీడియా ముందుక తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ ఐదేళ్ల కాలానికే భూపాల్‌రెడ్డికి అహంకారం పెరిగిందన్నారు. నల్లగొండ పట్టణానికి వందల కోట్ల నిధులు కేటాయించినా ఒక్క కౌన్సిలర్‌కూడా కాంట్రాక్ట్ ఇవ్వలేని దుస్తితి భూపాల్‌రెడ్డిదన్నారు. నల్లగొండ సంక్షేమంలో కాస్తో కూస్తో జరుగుతున్న అభివృద్ధిలో సొంత పార్టీ కౌన్సిలర్లకు భాగస్వామ్యం చేశారనా న్నరు. మరికొంత మంది రెవిన్యూ, ఇతరత్రా అధికారులతో కుమ్మక్కై రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ఆయన అభివృద్ధి చెందుతూ అధికార పార్టీ కౌన్సిలర్లకు పంగనామాలు పెట్టిండో లేదో కెటిఆర్ రిపోర్ట్ తెప్పించుకోవాలని అన్నారు. బారాసకు నియోజకవర్గంలో ఇద్దరు జడ్‌పిటిసిలు ఉంటే నోటికి ఎంత వరకు వస్తే అంత దూషించడమే తప్ప ఏనాడు గౌరవించలేదన్నారు. పోలీస్ వారికి ఇష్టం లేకుండా బలవంతంగా కేసులు పెట్టిస్తున్నాడన్నారు. కెసిఆర్ అభివృద్ధి చేస్తుంటే భూపాల్‌రెడ్డికి నియోజకవర్గంలో ఎందుకు ఆదరణ తగ్గిపోతుందో కెటిఆర్ ఆలోచన చేయాలనా న్నరు. రాష్ట్రంలో బారాస అధికారంలో ఉండి కాబట్టి నియోజకవర్గ బారాస నాయకులు కూడా పైకి మాత్రమే భూపాల్‌రెడ్డి మీద ప్రేమ ఒలకబోస్తున్నారన్నారు. భూపాల్‌రెడ్డిమీద సొంత పార్టీకి వారికే లోలోపల తీవ్రమైన వ్యతిరేకత ఉన్న విషయాన్ని కెటిఆర్ గమనించాలన్నారు. కెటిఆర్ వంద సర్వేలు చేయించండి, భూపాల్‌రెడ్డికి ఏ కోశాన గెలవడు, మళ్లీ సర్వే చేయించండి. భూపాల్‌రెడ్డి, పిల్లి రామరాజు మీద నల్లగొండ జిల్లా కేంద్రంలో మీడియాను, జిల్లా ఉన్నతాధికారులను, ఇంటిలిజెన్స్ విభాగం, మేధావులు, మీకు నచి చ్చన అందరి అభిప్రాయాలను తీసుకోండి. ప్రజలు నా వైపు ఉన్నారని రిపోర్ట్ వస్తుంది. అపుడు నాకుబి ఫాం ఇవ్వండి అన్నారు. నేను ప్రజల హృదయాల్లో ప్రేమను గెలుచుకుంటే, భూపాల్‌రెడ్డి ద్వేషాన్ని సంపాదించాడన్నారు. కెటిఆర్ సార్ బిఫాం ఇవ్వకున్నా ప్రజల ఆశీస్సులతో ప్రజా క్షేత్రంలో పోటీలో ఉంటాను అన్నారు పిల్లి రామరాజు ధర్మభిక్షం చరిత్రను వందశాతం నల్లగొండ నియోజకవర్గంలో పునరావృతం చేస్తాడన్నారు. నల్లగొండ నియోజకవర గంలో అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

*మాడ్గులపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం అని ఎంపిపి పోకల శ్రీవిద్య సలహాదారు పోకల రాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పొనుగోటి చొక్కారావు అన్నారు. మండల పరిధిలోని కల్వలపాలెం గ్రామానికి చెందిన కొమ్మనబోయిన అనితనాగరాజు ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందారు. స్థానిక నాయకుల సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. మిర్యాలగూడ ఎంఎల్ఎ నల్లమోతు భాస్కర్‌రావు చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 35వేల రూపాయల చెక్కును మంజూరి చేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును స్థానిక నాయకులు చెక్కును అందించడం జరిగింది. ఈసందర్భంగా పోకల రాజు మాట్లాడుతూ మండలంలో ఎవరైనా ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నట్లయితే వైద్య ఖర్చులకైన బిల్లులను చెల్లించడం కోం సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయిస్తామని అన్నారు. ఈచెక్కు మంజూరి కొరకు సహకరించిన స్థానిక ప్రజా ప్రతినిధులకు ఎంఎల్ఎ సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గ్రామ సర్పంచ్ గడ్డమీది సైదులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కేసాని పూర్ణయ్య, వార్డు సభ్యులు నాంపల్లి గిరి, దాసరి వెంకన్న, కేసాని రంగారావు, చిట్యాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## .....మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ

*చండూరు,1అక్టోబర్,ప్రభాతవార్త:*



ప్రజలు స్వచ్ఛతపై దృష్టి పెట్టి మున్సిపాలిటీని పరిశుభ్రంగా తీర్చి దిద్దడానికి సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ అన్నారు. స్వచ్ఛభారత్ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా ఆదివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్లను పరిశుభ్రంగా ఉంచాల్సి బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రోడ్లపై చెత్త వేయకుండా ,పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి వెంకన్న,కొన్రెడ్డి యాదయ్య, గుంటి వెంకటేశం, చిలుకూరి రాధిక శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# వృద్ధులను గౌరవించుకోవడం మన సాంప్రదాయం

*దేవరకొండ,1అక్టోబర్,ప్రభాతవార్త:*

వృధ్ధులను గౌరవించుకోవడం అనాదిగా వస్తున్నసాంప్రదాయమని ,ప్రతి ఒక్క వ్యక్తికి వృధ్ధాప్యం తప్పదని ,ముసలితనంలో ఉన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా, తమ బిడ్డలవలె కాపాడుకోవాలని ఆర్డీవో శ్రీరాములు అన్నారు. అతర్జాతీయ వృధ్ధుల దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆయన వృధ్ధులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయుబ్, వృధ్ధులు నరసింహ, లింగయ్య, ఐజాక్, షరీఫ్, బుచ్చయ్య, తదితరులు ఉన్నారు.



# బిజెపిని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలి

## ... గోపినాథ్,అంకురి నరసింహ

*దేవరకొండ,1అక్టోబర్,ప్రభాతవార్త:*



బిజెపి పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని బిజెపి నాయకులు గోపినాథ్, అంకురి నరసింహ అన్నారు. ప్రవాస్ యోజన కార్య క్రమంలో భాగంగా ఆదివారం దేవరకొండలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బిజెపి పార్టీ ప్రజా సమస్యలపై పోరాడు తుందని, కార్యకర్తలు స్థానిక సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీని నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పబ్బు సైదులుగౌడ్, మండల ఉపాధ్యక్షులు ఎర్ర భిక్షపతి, గణేష్, కార్యదర్శి నేనావత్ జయరాంనాయక్,దళిత మోర్చా జనరల్ సెక్రటరీ పులిజాల సురేందర్,బూతు అధ్యక్షులు ఇస్లావత్ గణేష్, కిసాన్‌మోర్చా అధ్యక్షులు దశరథ్,నాగరాజు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాల్లో పబ్లిక్ క్లబ్ ముందుండాలి

కోదాడ రూరల్ ప్రభాతవార్త:




సామాజిక సేవా కార్యక్రమాల్లో కోదాడ పబ్లిక్ క్లబ్ అగ్ర బాగాన ఉండాలని ఎమ్మెల్యే బొల్లం యల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం పబ్లిక్ క్లబ్ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వస్భ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై, మాట్లాడుతూ.. క్లబ్ సభ్యులు వివిధ రంగాల్లో ప్రాధాన్యత కలిగిన వ్యక్తుల సహకారంతో విద్యా, వైద్య సామాజిక సేవ రంగాల్లో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమాజ చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ క్లబ్ సభ్యులు ఆదర్శంగా నిలవాలన్నారు. క్లబ్ నిర్వహించే సామాజిక సేవా కార్యక్రమాలతకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. ఈ సందర్భంగా క్లబ్ పాలకవర్గం ఎమ్మెల్యేను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. తొలుత ఆధునికీకరించిన క్లబ్ ఆడిటోరియంను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రంమలో క్లబ్ అధ్యక్షులు వక్కవంతుల నాగార్జున, ప్రధాన కార్యరద్శి వల్లూరి రామిరెడ్డి, క్లబ్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ ఎంఎస్ 142 రద్దు చేయాలి

కోదాడ రూరల్ ప్రభాతవార్త:



వైద్య, ఆరోగ్య శాఖలో హేతు బద్ధీకరణ పేరుతో డిప్యూటీ డిఎంహెచ్ఓ కార్యాలయాల ఎత్తివేత, సిబ్బంది బదిలీలకు ప్రభుత్వం విడుదల చేసి జీవో నెంబర్ ఎంఎస్ 142ను బేషరతుగా రద్దు చేయాలని 142 జీవో రద్దు సూర్యాపేట జిల్లా కమిటీ ప్రతినిధులు ఆదివారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ.. 142 జీవోతో వైద్య ఆరోగ్యశాఖ ఉనికి కోల్పోతుందన్నారు. ప్రజల ఇంటి ముంగిటకు ఆరోగ్య సేవలు అందిస్తున్న శాఖను నిర్వీర్యం చేయడం విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రంమలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ నిరంజన్, యాతాకుల మధుబాబు, డాక్టర్ విజయ్, డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ నవ్య, ముక్కా శ్రీను, మహేష్, కృష్ణ, శైలజ, ఆరోగ్య కార్యకర్తలు విజయలక్ష్మి, ఇందిరా, రాగ సుధా, మంగ, మగేశ్వరి, కళ్యాణి, కల్పనా, కనకదుర్గ, వెంకటనారాయణ, సురేంద్ర, రాము, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరు ఓటును చెక్ చేసుకోవాలి

కోదాడ రూరల్ ప్రభాతవార్త:



ఓటర్లు తమ పరిధిలోని తహసిల్దార్ కార్యాలయంలో ఓటును చెక్ చేసుకోవాలని ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం కోదాడ తహసిల్దార్ కార్యాలయంలో చెక్ యువర్ ఓట్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ఈ అవకావాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో పేరు లేని వారు నూతన ఓటు కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సాయి గౌడ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యవర్గం ఎన్నిక

నడిగూడెం అక్టోబర్ 1 ప్రభాతవార్త




మండలకేం ద్రమైన నడిగూడెం బిఆర్ఎస్ గ్రామశాఖ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బోనగిరి ఉపేందర్, కార్యదర్శిగా సతీష్, రైతు సమన్వయ సమితి అధ్ యక్షులుగా నక్క సైదులును ఎన్ను కున్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని, ఎన్నికలలో బిఆర్ఎస్‌ను గెలిపిస్తా మన్నారు. నూతన కార్యవర్గ సభ్ యలను ఎమె ్మల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అభినందించారు. శాలువాలతో సన్మానించారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రూ.32వేలు ధర పలికిన లడ్డు వేలం పాట

నడిగూడెం అక్టోబర్ 1 ప్రభాతవార్త



మండలంలోని రామాపురం గ్రామంలో ఆదివారం గణేష్ యూత్ ఆధ్ వ ర్యంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లడ్డు వేలంపాట పాడారు. గ్రామానికి చెందిన సింగిరెడ్డి నరేందర్‌రెడ్డి రూ. 32 వేలకు లడ్డు వేలంపాట దక్కించుకున్నారు. అనంతరం గ్రామ వీధుల గుండా వినాయక విగ్రహాన్ని ఊరేగింపు చేపట్టారు. గణపతి బప్ప మోరియా అంటూ గ్రామ వీధుల్లో ఊరేగింపు చేసి అనంతరం సాగర్ ఎడమ కాలువలో నిమజ్జనం చేశారు.

## గణేష్ లడ్డూ అత్యధికంగా 83,116 రూపాయలు

చండూరు,1అక్టోబర్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్స వాలలో భాగంగా బొడ్రాయి వద్ద ప్రతిష్టించిన వినాయకుడివద్ద 13వ రోజు ఆదివారం గణేష్ లడ్డూ వేలం పాటలో కొత్తపల్లి యాదయ్య, 83,116 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్స వకమిటి సభ్యులు గ్రామప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ల వివరాల పరిశీలన

మునగాల, అక్టోబర్ 1, ప్రభాతవార్త:




ఆదివారం అదనపు కలెక్టర్, మునగాల మండల పరిదిలోని నారాయణ గూడెం గ్రామంలో నూతన ఓటర్ల, మరణించిన ఓటర్ల వివరాలను కోదాడ ఆర్‌డీఓ తో యుక్తంగా పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటును జాబితాలో గానీ, మీ సేవాలో గాని లేదా తహశీల్దార్ కార్యాలయంలో చెక్ చేసుకోవాలని గ్రామస్తులను సూచించారు. చెక్ యువర్ ఓట్ కార్యక్రమం కింద తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి రోజు ఓటర్‌లు తమ ఓట్ చెక్ చేసుకోవడానికి డెస్క్ ఓపెన్ చేయడం జరిగిందని తెలిపారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు. ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్, ఆర్ఐ, బీఎల్ఓ పాల్గొన్నారు.

## ఘనంగా నివాళులు

మునగాల, అక్టోబర్ 1, ప్రభాతవార్త:



మునగాల మండలం నర్సింహాపురం గ్రామంకు చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ మాతృమూర్తి వేమూరి సుగుణమ్మ మొదటి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి ఘనంగా కోదాడ నియోజకవర్గ మాజీ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కన్మంత రెడ్డి శశిదర్‌రెడ్డి కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు బుర్ర సుధారాణి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్‌పీటీసీ కొణతం ఉమా శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్ జానీ, బుర్ర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర పుల్లారెడ్డి, మాజీ వార్డు కౌన్సిలర్ దండా వీరబద్రం, మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కొప్పుల జయపాల్‌రెడ్డి, నాగేందర్‌రెడ్డి, సూర్యాపేట జిల్లా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదానం ..


నడిగూడెం అక్టోబర్ 1 ప్రభాతవార్త



మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు స్వచ్ఛ భారత్ అభియాన్ కార్య క్రమంలో భాగంగా ఆదివారం శ్రమదానం నిర్వహించారు. కంప, పిచ్చి చెట్లను తొలగించారు. వీధులను శు భ్రం చేశారు. ఈ కార్య క్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, గ్రామస్థులు జానయ్య, గౌరమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యా, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం నేటి యువత సిద్ధం కావాలి

మునగాల, అక్టోబర్ 1, ప్రభాతవార్త:



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న విద్యార్థి యువజన నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై నేటి యువత ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పాలకవర్గాలపై ప్రత్యక్ష పోరాటాలకు సిద్దం కావాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరు కొండలు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని చిల్లంచర్ల రఘునాథం స్మారక భవన్లఓ ఏఐవైఎఫ్ మండల మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అందరికీ విద్యా వైద్య ఉపాది సౌకర్యాల సాధన కోసం కృషి చేయాలని యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లేదా వారికి నిరుద్యోగ భృతి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, సీహెచ్ సీతారాం, ఏఐవైఎఫ్ నాయకులు శివ, వినయ్, నరేందర్, నరేస్, ప్రణయ్, అనిల్, ఉమేష్, నందు, గోపి, మధు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు ..జ్ఞాన పెన్నిధులు, అనుభవ శిఖరాలు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త



వృద్ధులను భారంగా కాకుండా జ్ఞాన పెన్నిధిగా, అనుభవ శిఖరాలుగా భావించి వారికి తోడ్పడాలని ఎంజియు సోషల్ వర్క్ డిపార్ట్‌మెంట్ హెడ్ డా॥లక్ష్మల్ల మధు అన్నారు.ఆదివారం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్, సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ మరియు ఎంజియు సోషల్ వర్క్ డిపార్ట్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వృద్ధులపట్ల సమాజంలో సహానుభూతిని, స్పృహ కల్పనకు ఉన్నత విద్యావంతులు ముందు నడవాలని ఆయన అన్నారు.వృద్ధుల జనాబాతో పాటు వారి సమస్యలు పెరుగుతున్న దృష్ట్యా సమాజాన్ని సమాయత్తం చేసే మానవ వనరులు కూడా పెరగాలి అన్నారు.మార్పునకు కుటుంబం ప్రాథమిక వ్యవస్థ అయినందున కార్యకర్తలు కుటుంబం, విద్యావ్యవస్థ,ప్రభుత్వ వ్యవస్థలపై దృష్టి సారించాలని సూచించారు.రాబోవు రోజుల్లో విశ్వవిద్యాలయం మూడు జిల్లాల్లో అనేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో అధ్యాపకులు డా॥సైదులు, డా॥ఆనంద్, హరికిషన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం

నార్కట్‌పల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త




భారత ప్రభుత్వం క్రీడల మరియు యువజనుల సర్వీస్ శాఖ ఆదేశాల మేరకు ఆదివారం వ ం ఎ ౕ త ా ్మ గా ం ది. విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని అధ్యాపకులు మరియు విద్యార్థులు నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయం ఆవరణలో గల ప్లాస్టిక్‌ను ఏరివేయడంతో పాటు శ్రమదానం చేశారు.కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్లు సైదులు, ఎన్ఎస్ఎస్ కార్యాలయ జూ.అసిస్టెంట్ ఆర్.హరికిషన్ రావు, పిఆర్ఓ మధు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా నూతన కార్యవర్గం ఎన్నిక


నార్కట్‌పల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి మండల నూతన ట్రస్మా కమిటీని ఆదివారం ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు ఎన్నుకున్నారు.మండల నూతన కమిటికి ఎన్నికైన అధ్యక్షుడు బీవంగి అశోక్, ప్ర.కార్యదర్శి కంబంపాటి అంజయ్య, కోశాధికారి కొప్పు వాణి లింగస్వామిలను నల్లగొండ ట్రస్మా సభ్యులు, మండల ట్రస్మా సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## డ్రైనేజలను శుభ్రపరచండి....

నార్కట్‌పల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త



ఎక్కడికక్కడే నిలిచిపోయిన డ్రైనేజీలతో వార్డులలో దుర్గంధం గడపాల్సి వస్తుందని పట్టణ కేంద్రం లోని పలు వార్డులలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా 5వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ దారుణంగా మారిందని వార్డు ప్రజలు వాపోతున్నారు. ఇలాంటి స్థితిలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువ ఉన్నందున గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రత్యేక చొరవ చూపి సిబ్బందితో డ్రైనేజీ వ్యవస్థను శుభ్రపరచాలని మనవి చేసుకుంటున్నారు.మరి అధికారులు , పాలకవర్గం సభ్యులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మరి.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

నార్కట్‌పల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త



తమ పరిసరాలను పారిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని , అందుకు అందరూ శ్రమదానం చేసి గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు సహకరించాలని నార్కట్‌పల్లి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం స్వచ్ఛతా హిసేవా కార్యక్రమంలో భాగంగా పట్టణ కేంద్రంలో ఆమె గ్రామ పంచాయితీ సిబ్బందితో కలిసి శ్రమదానం చేశారు. రానున్న వర్షాకాలాన్ని దష్టిలో ఉంచుకుని తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోడానికి ప్రతి ఒక్కరూ శ్రమదానం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గ్రామపంచాయితీ సిబ్బంది , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన సౌమ్య విద్యామందిర్ విద్యార్థులు

చిట్యాల రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త



నల్లగొండ జిల్లా యోగా అసోసియేషన్ అధ్వర్యంలో ఆదివారం నల్లగొండలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన పోటీలలో చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రుద్రారపు మల్లేష్ తెలిపారు.జిల్లాస్థాయి ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి, యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కుంభం నర్సిరెడ్డి, కార్యదర్శి సంధ్యాల నర్సిరెడ్డి, బంగారు పతకాలతో సత్కరించారు.అండర్ 8 -10 బాలుర విభాగంలో చిలివేరు శ్రీరాం, మొట్టు యశ్వంత్, అండర్ 10-12 బాలికల విభాగంలో మెట్టు వర్షిత, బాలుర విభాగంలో కొండ విశ్వసాయి, రుద్రారపు శివసాయి, బొమ్మగాని హేమంత్, 12-14 బాలికల విభాగంలో కొండ అఖిల, బాలుర విభాగంలో మెట్టు మణికుమార్, ఆవుల వంశీ ఎంపికయ్యారు.వీరు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బొడిగె విజయ్ కుమార ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## ముంబాయిలో పలు యాత్ర స్థలాలను దర్శించుకున్న రాజాపేట ఆర్యవైశ్యులు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలోని నవరాత్రి ఉత్సవాల గణనాధుని నిమజ్జనం చేసిన ఆర్యవైశ్యులు ఆదివారం ముంబైలోని పలు యాత్ర స్థలాలను దర్శించుకున్నారు. మొదటగా హరే రామ హరే కృష్ణ మందిరం, అనంతరం శ్రీ సిద్ధి వినాయక ఆలయం, శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు. గేట్ వే ఆఫ్ ఇండియా వద్ద, సముద్రపు బీచ్‌లో కొద్దిసేపు గడిపారు. ఈ కార్యక్రమంలో మార్త జగదీశ్వర్, నాళ్ల శేఖర్, బెజగం నాగభూషణం, బుడుమ సత్యనారాయణ, ఇమ్మడి నర్సింలు, బెజుగం చంద్రశేఖర్, పెద్ది సంతోష్, నంగునూరు రాజు, గంగిశెట్టి రాజు, బెజుగం శ్రీనివాసులు, పుల్లూరి శ్రీనివాసులు, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారుపల్లి గ్రామ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం: బీర్ల ఐలయ్య

-బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం పారుపల్లి గ్రామం నుండి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెసన పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నుండి సుమారు 150 మంది కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ గౌర బక్కయ్య, పాల సంఘం చైర్మన్ గౌర శ్రీశైలంతో పెద్ద ఎత్తున్న కాంగ్రెస్‌లోకి చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కదారు బాలయ్య, గౌర బాలరాజు, చీర భాస్కర్, గౌర శ్రీశైలం, జూకంటి రవి, జూకంటి బీరప్ప, పుప్పాల యాదయ్య, జూకంటి రవి, బుగ్గ స్వామి, జూకంటి సిద్దులు, జూకంటి చిన్న వీరయ్య, జూకంటి చంద్రయ్య, మోటే సిద్దులు, బుర్రి మల్లయ్య, రావుల సిద్దిరాజు, జూకంటి కొమురయ్య, ఉప్పలయ్య, గౌర సత్తయ్య, కాలే భిక్షపతి, చిన్న మల్లయ్య, చీర నర్సయ్య, జూకంటి సత్తయ్య, జూకంటి బాలయ్య, గౌర సిద్దిరాములు, జూకంటి ఐలయ్య, ఎర్ర సిద్దయ్య, బుర్రి పర్వతాలు, చీర భాస్కర్, జూకంటి భరత్, బుగ్గ సిద్దులు, రావుల బాలకిషన్, చిన్న మల్లయ్య, రావుల బాలయ్య, వల్లపు వెంకట నరసయ్య, రావుల గోపాల్, కదారు చంద్రయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, జిల్లా, రాష్ట్ర నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షుడిగా గుజ్జ భాస్కర్

తుంగతుర్తి 01 ప్రభాతవార్త

పిఆర్‌టియు రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షుడిగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గుజ్జ భాస్కర్ ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన పిఆర్‌టియు జిల్లా సర్వసభ్య సమావేశంలో పిఆర్‌టియు రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవిందర్, జిల్లా పిఆర్‌టియు అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చింతరెడ్డి రామలింగారెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు బెల్లంకొండ కోటయ్య, నల్గొండ యాదాద్రి జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. తుంగతుర్తి మండల శాఖ అధ్యక్షులు డా.హరికిషన్ యర్ర, ప్రధాన కార్యదర్శి పోతరాజు చంద్రశేఖర్ మరియు కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు.

## చిన్నకాపర్తిలో మహాత్మాగాంధీ దంపతుల విగ్రహం

చిట్యాల రూరల్ , అక్టోబర్ 1, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మాగాంధి విగ్రహాలను మనం సాధరణంగా గ్రామాలలో ,పట్టణాలలో ,వీధుల్లో ,కూడళ్ళలో చూస్తు ఉంటాం కానీ గాంధీతో కలిసున్న ఆయన సతీమణి కస్తూర్బాగాంధీ విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం మనం అరుదుగా చూస్తుంటాము, కానీ చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో మహాత్మ గాంధీ విగ్రహంతో పాటు ఆయన సతీమణి కస్తూర్బాగాంధి విగ్రహాన్ని కూడా గ్రామస్థులు ప్రతిష్టించి ప్రత్యేకతను చాటు కున్నారు. 1953లో ఆ గ్రామానికి చెందిన పాశం సీతారెడ్డి, పాశం తిమ్మారెడ్డిలు గాంధీ దంపతుల విహ్రాలను కొనుగోలు చేసి గ్రామానికి తీసుకురాగా మునుగోడు మండలం కొంపల్లి గ్రామానికి చెందిన నారాయణ అనే వ్యక్తి విగ్రహాలను ప్రతిష్టించారు.భారత స్వాతంత్ర్య పోరాటంలో గాంధీకి సహకారమందించిన ఆయన సతీమణి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన చిన్న కాపర్తి గ్రామం పలు గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది.ప్రతి సంవత్సరం గణతంత్ర, స్వాతంత్ర్య దినోత్సవాలలో, గాంధీ జయంతి వేడుకల సందర్భంగా విగ్రహాల వద్ద గ్రామస్థులు కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.

# ప్రధానమంత్రి వచ్చిన ప్రతిసారి మొండి చెయ్యి

*నల్లగొండ 01 ప్రభాతవార్త*



ప్రధానమంత్రి మోదీ ఇవాళ పాలమూరు జిల్లాకు వచ్చారు. వచ్చిన ప్రతిసారి మొండి చెయి ఇచ్చి పోతారని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోదీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వరు, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వరు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకం కోసం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఎంతసేపు తెలంగాణపై అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అదనంగా ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా ప్రధాని పర్యటన వల్ల తెలంగాణకు ఒరిగేది ఏం లేదని దుయ్యబట్టారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ఏవేవో మాట్లాడుతూ ఆరోపణలు చేస్తున్నారని గవర్నర్‌పై ఎవరు రాళ్లు వేయడం లేదని ఆమె మాత్రం ఆవేదన చెందుతున్నారని, గవర్నర్ ఆవేదన ఏమిటో అర్థం కావడం లేదని చెప్పారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో నల్గొండ జిల్లాలో ఊహించని విధంగా అభివృద్ధి జరిగిందని నేడు కెటిఆర్ నల్గొండలో పర్యటించి ఐటి హబ్‌తో పాటు నల్గొండలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి నల్గొండను మోడల్ పట్టణంగా అభివృద్ధి చేశారని తెలియజేశారు. అందమైన పట్టణంగా మారిందని, కెసిఆర్, కెటిఆర్ కృషి వల్లనే అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లకు, రేవంత్‌రెడ్డికి కూడా మతి భ్రమించిందని విమర్శించారు.

# చేనేత వస్త్రాలు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**.... జూలూరు శ్రీనివాస్**

*చండూరు,1అక్టోబర్,ప్రభాతవార్త:*



చేనేత వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేసి చేనేత రంగాన్ని ఆదుకోవాలని చండూరు చేనేత సహకార సంఘం చైర్మన్ జూలూరు శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం స్థానికంగా ఆయన విలేక రులతో మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ పథకాలకు చేనేత చీరలను ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు.ఉప ఎన్నికల తరువాత గట్టుప్పల్‌లో 550మంది చేనేత కార్మికులకు స్టాండ్ మగ్గాలు పంపిణి చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. జియోటాగ్ కలిగిన ప్రతి కార్మికుడికి స్టాండ్ మగ్గాలు పంపిణి చేయాలని అన్నారు. చేనేత మిత్ర పథకం ద్వారా ప్రతి కార్మికుడికి 3వేల రూపాయలు ఇవ్వాలని ,గృహలక్ష్మి పథకంలో చేనేత కార్మికులకు సముచిత స్థానం కల్పించాలని అన్నారు. కార్మికులకోసం కమ్యూనిటీహాల్ మంజూరుచేయాలని స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని కోరగా, సానుకూలంగా స్పందించా రన్నారు. త్రిఫ్ట్ ఫండ్, ప్రతి నెల సమ చేయాలని, పేటెంట్ ఉన్న డిజైన్లను వేరొకరు డిజైన్ చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఆశా వర్కర్ల ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి

*పెద్దవూర, అక్టోబర్ 1 ప్రభాతవార్త:*

7వ రోజు కొనసాగుతున్న ఆశా వర్కర్ల ధర్నా కార్య క్రమంలో పాల్గొన్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ ఆశా వర్కర్ల కోసం ఎందాకైనా పోరాడు తానన్నారు. ఆశా వర్కర్ల డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్క రించాలని బుసిరెడ్డి పాండురంగారెడ్డి కోరారు. ఆశా వర ్కర్లు ప్రతి ఇంటికి గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రభుత్వానికి ఎంతో వెను న్నదన్నుగా ఉంటారని అలాంటి వారిని పట్టించుకోకపోతే ఎలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆశా వర్కర్లకు ఏ ఆపద వచ్చిన నేనున్నానని బుసిరెడ్డి పాండురంగారెడ్డి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ మండల వైస్ ఎంపిపి ఎడవెల్లి దిలీప్‌రెడ్డి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, సీనియర్ నాయకుడు మేరెడ్డి జైపాల్‌రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ పమ్మిజనార్ధన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి తిరుమలనాథ గుడిచైర్మన్ బుర్రి రాంరెడ్డి, మాజీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, షేక్ ముస్తాఫ, కొత్తపల్లి సుదర్శన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సతీష్, శివశంకర్‌రెడ్డి, ఇద్రం లింగస్వామి, గాలి నరేందర్‌రెడ్డి, మోహిన్‌పాషా, వెంకన్నయాదవ్, వెంకటమ్మ, సత్తమ్మ, మరియమ్మ, శారద, పద్మ, లక్ష్మి, శాంతి, దేశీ, వెంకటమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## వైశ్య గర్జనకు తరలివెళ్లిన వైశ్యులు

*పెద్దవూర, అక్టోబర్ 1 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో ఉన్న వైశ్యులు ఆదివారం హైద్రాబాద్‌లో తమ హక్కుల కోసం ఏర్పాటు చేసిన సమావేశానికి భారీగా తరలి వెళ్లారు. ఈ సంద ర్భంగా జిల్లా ఉపాధ్యా క్షులు పోలా సైదుల మాట్లాడుతూ వైశ్య కమిషన్ ఏర్పాటు చేయాలని రాజకీయాలలో వైశ్యులకు సముచిత స్థానం కల్పించాలని విదేశీ విద్యా సహాయ నిధిని ఏర్పాటు చేయాలని వైశ్యులు తమ వ్యాపారాలను నిర్వహించుకోవడానికి తగిన సహాయ సహకారాలు, లోన్లు ప్రభుత్వం నుండి అందించాలని కోరారు. సభకు తరలి వెళ్లిన వారు మండల ఆర్యవైశ్య అధ్య క్షులు మిట్టపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు చిన్ని బ్రహ్మారావు, మిట్టపల్లి కిరణ్, శంకర్, రాజు, మనోహర్ గిరిబాబు, యాదగిరి, రమాదేవి, సంతోష, జయ, నారాయణమ్మ, రాణి, ఉష, రవళి తదితరులు పాల్గొన్నారు.

## మార్పుకోసమే నీలిగర్జన

*కట్టంగూర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త*

మార్పుకోసమే నకిరేకల్ నీలిగర్జన సభ అని బహుజన్ సమాజ్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మేడి శ్రీనివాస్, నియోజకవర్గ కోశాధికారి దేశపాక రాజ్‌కుమార్‌లు అన్నారు. ఆదివారం వారు మండలకేంద్రంలోని ఈనెల 5వ తేదీన నకిరేకల్ పట్టణంలోని బిఎస్‌పి ఆధ్వర ్యంలో జరిగే మార్పుకోసం నకిరేకల్ నీలిగర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి నియోజకవర్గంలోని ముఖ్యనాయకులు,కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో మండల కోశాధికారి బోడ సందీప్,పిల్లి పాండు, అంజిబాబు పాల్గొన్నారు.






## సోమవారం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే వాయిదా

*ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:*



సోమవారం గాంధీ జయంతి సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే వాయిదా వేసి మంగళవారం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదు దారులు ప్రకటనను గమనించి సోమ వారానికి బదులుగా మంగళవారం యస్‌పి కార్యాలయానికి రాగలరని ఈ సందర్భంగా తెలిపారు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి

**...మాజి ఎమ్మెల్యే బాలు నాయక్**

*దేవరకొండ,1అక్టోబర్,ప్రభాతవార్త:*



యువత స్వయం శక్తితో ఎదగాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫాస్ట్‌ఫుడ్ షాపును ఆయన ప్రారంభించారు.ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బొడియా నాయక్, పెద్దగట్టు ఎంపిటిసి నారాయణ నాయక్ , నిర్వాహకులు రవీందర్,తదితరులు ఉన్నారు.

## సేవా కార్యక్రమాలే లయన్స్‌క్లబ్ లక్ష్యం

**విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసులు,స్టేషనరీ పంపిణీ**

*కట్టంగూర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త*



సేవా కార్యక్రమాలే లక్ష్యంగా లయన్స్‌క్లబ్ పనిచేస్తుందని జిల్లా లయన్స్‌క్లబ్ డైమండ్ బాధ్యులు, కట్టంగూర్ మండల మాజీ మండల విద్యాధికారి బీరం మోహన్‌రెడ్డి, డివిజన్ చైర్మన్ ఎదుళ్ల అంజిరెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని కలిమెర ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థు లకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్లేట్లు, గాస్లులు, స్టేషనరీని అంద జేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నభ్యసించే విద్యార్థిని విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అలుగుబెల్లి పాపిరెడ్డి, హెచ్ఎం మర్యాద అమృతారెడ్డి, ఉపాధ్యాయులు సర్రా సరళ, బి.గీత, తల్లిద ండ్రులు పాల్గొన్నారు.

# ఏక్ తారీక్ ఏక్ గంట ఏక్ సాత్

## స్వచ్ఛత శ్రమదానం

*నకిరేకల్, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*

స్వచ్ఛ భారత్ దివాస్ స్వచ్ఛత హై సేవా 2023 ఇండియన్ స్వచ్ఛత లీగ్ మరియు సపాయి మిత్ర సురక్ష షివిర్ సెప్టెంబర్ 15 నఉండి అక్టోబర్ 02 వరకు జరగనున్న కార్యక్రమంలో భాగంగా ఆదివారం (ఒకటి అక్టోబర్2023) ఉదయం 10 గంటలకు మున్సిపాలిటీ నకిరేకల్ నిర్వహించిన ఏక్ తారీక్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక తెలంగాణ, పర్యావరణ పరిరక్షణ వేదిక, లయన్స్‌క్లబ్ వంటి స్వచ్ఛంద సంస్థల బాధ్యులు హాజరై ఒక గంట సేపు శ్రమదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కమీషనర్ నల్ల బాలాజీ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్ బంగ్లా వద్ద స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మన నకిరేకల్ పట్టణాన్ని స్వచ్ఛ నకిరేకల్ పట్టణంగా తీర్చిదిద్దాలని ప్రజలలను కోరారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు కృష్ణ మూర్తి, నకిరేకల్ స్వచ్ఛ బ్రాండ్ అంబాసిడర్ కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి, మరియు పర్యావరణ పరిరక్షణ వేదిక సభ్యులు బి.



శ్రీనివాస్‌రావు, జన విజ్ఞాన వేదిక తెలంగాణ బాధ్యులు ఆర్.రఘు, వి.నగేష్, లయన్స్ క్లబ్ బాధ్యులు రావిరాల అశోక్, ఒంటెపాక సోమేశు, శోభారాణి, శేఖర్, నారాయణరెడ్డి, పర్యావరణ ఇంజనీర్ నాగరాజు, పట్టణంలోని యువత, పుర ప్రముఖులు, మున్సిపల్ సిబ్బంది,మెప్మా సిబ్బంది మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.




## మండల సర్వసభ్య సమావేశం

*చిట్యాల, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*

ఈనెల 6న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ లాజరస్ తెలిపారు. శుక్రవారం రోజున స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ఈ సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచులు, వివిధ విభాగాలకు చెందిన మండల అధికారులు పాల్గొనాలని తెలిపారు.

## నూతన కార్యవర్గం ఎంపిక

*చిట్యాల, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*

చిట్యాల మండల ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎనుకున్నారు. స్థానిక లక్ష్మిగార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, సంఘం మండల గౌరవ అధ్యక్షులు బెల్లి యాదయ్య, సంఘం రాష్ట్ర సలహాదారుడు కంభంపాటి నరసింహాలు హాజరయ్యారు. నూతన అధ్యక్షునిగా బరాల స్వామిని ఏక్రగీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా తాడూరు చంద్రం, దామనూరు కిష్టయ్య, ఉపాధ్యక్షులుగా కదారి వెంకన్న, నీలకంఠ లింగస్వామి, కోశాధికారిగా ఎస్‌కె



గౌస్ భాష, ప్రధాన కార్యదర్శిగా ఉయ్యాల శివతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## వైశ్య గర్జన సభకు తరలివెళ్లిన ఆర్యవైశ్యులు

*నిడమనూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త*




వైశ్యుల ఆత్మగౌరవం, హక్కుల సాధనకై వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో ఆదివారం హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో జరపతలపెట్టిన వైశ్య గర్జన సభకు నిడమనూరు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం హైద్రాబాద్‌కు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## శ్రమదానంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

*చిట్యాల, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*



ఒకరోజు ఒక గంట శ్రమదానం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. శ్రమదానాల కార్యక్రమంలో భాగంగా స్థానిక బస్టాండ్ సమీపంలో పిచ్చి మొక్కలను తొలగించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. అంతకు ముందు జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామ్ దుర్గారెడ్డి, కౌన్సిలర్ కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, మున్సిపల్ సిబ్బంది బిఆర్ఎస్ నాయకులు మెండే సైదులు, బొర్రారెడ్డి, పాటి మాధవరెడ్డి, కోనేటి ఎల్లయ్య, నరా బిక్షంరెడ్డి, జిట్టా బొందయ్య ఉన్నారు.

## ఓపెన్ జిమ్‌కు నిధులు మంజూరు

*చిట్యాల, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*

చిట్యాల పట్టణ కేంద్రంలో శివనేనిగూడెం రోడ్డుకు ఓపెన్ జిమ్‌కు ఏర్పాటు అయ్యప్ప వాకింగ్ ప్రతినిధులు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి కోరగా స్పందించడం చైర్మన్ తక్షణమే నిధులు మంజూరు చేశారు. నిధులు కేటాయించిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి సహకరించిన కౌన్సిలర్ బెల్లి సత్తయ్యలను అయ్యప్ప వాకింగ్ బ్యాచ్ వారు సన్మానించి పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ బిక్షం రెడ్డి, నర్రా బిక్షం రెడ్డి, మారగోని రమేష్, కోనేటి ఎల్లయ్య, కంభంపాటి నరసింహ, గండూరి జగన్ తదితరులు ఉన్నారు.



# రాష్ట్రాన్ని ఇస్తే అంధకారంగా మారుస్తారు






### రూ.9.30కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*చిట్యాలరూరల్,అక్టోబర్ 1, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీకి అధికారమిస్తే రాష్ట్రాన్ని అంధకారంగా మారుస్తారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు.చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఆదివారం రూ.9కోట్లతో వెలిమినేడు గ్రామంలోని జాతీయ రహదారి నుండి సిరిపురం మీదుగా ఇంద్రపాలనగరం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు,రూ.10లక్షలతో నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ భవనం,రూ. 5 లక్షలతో నిర్మించ నున్న యాదవ సంఘం భవన అసంపూర్తి పనులకు, రూ.5లక్షలతో నిర్మించనున్న ముదిరాజ్ సంఘం భవన అసంపూర్తి నిర్మాణ పనులకు,రూ.10లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన పల్లెలను సీఎం కేసీఆర్ అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారన్నారు. నిరుపేద యువతుల వివాహానికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల కింద గ్రామంలో 145 మందికి రూ. 1.43కోట్లు, ఆసరా పింఛన్ పథకం కింద గ్రామంలో 705మందికి నెలకు రూ.15.14లక్షలు, కెసిఆర్ కిట్టు పథకం కింద 150 మందికి రూ.16.20లక్షలు, రైతుబంధు పథకం కింద గ్రామంలో 1300 మంది రైతులకు సంవత్సరానికి రూ. 2కోట్లు అందిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు రైతు సంక్షేమానికి ఏమాత్రం కృషి చేయలేదని బిఆర్ఎస్ పాలనలో 24 గంటల ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైతులు పండించిన పంటకు మద్దతు ధర అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇతర పార్టీలకు ఓటు వేస్తే అన్నీ పథకాలు ఆగిపోతాయన్నారు. మూడవసారి రాష్ట్రంలో బిఆర్ఎస్ ను ఆదరించి రానున్న ఎన్నికల్లో మరోసారి గెలిపిస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. ప్రభు ఎన్నికల్లో నకిరేకల్ ఎమ్మెల్యేగా గెలిచేది తానేనని, సీఎంగా ఉండేది కేసీఆరేనని జోస్యం చెప్పారు. గ్రామాల్లో అర్హులైన వారందరికీ ప్రభుత్వం ద్వారా లబ్ది జరిగిందని ఇంకా ఎవరైనా మిగిలి ఉన్నా వారికి కూడా అమలు చేస్తామన్నారు. ప్రజాశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచేది తానేనని ఇందులో ఎవరికైనా అనుమానాలు లేవని, బీఆర్ఎస్ అధికారం చేపట్టి. ముచ్చటగా మూడోసారి సీఎంగా కేసీఆరే అవుతారని అందుకు మీ ఆశీస్సులు,దీవెనలు ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్, వైస్ ఎంపిపి మర్ల అలివేలురాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, ఎంపిటిసి, దేశబోయిన స్వరూప నర్సింహ, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ మోసీన్, ఉపసర్పంచి మహంకాళి మచ్చెందర్, రైబస మండల అధ్యక్షుడు దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు పిశాటి రాంరెడ్డి, మాజీ సర్పంచి మద్దెల మల్లయ్య,అరూరి శ్రీశైలం, చింతకింది వెంకటేష్,పైళ్ల రఘుమారెడ్డి, బైకాని భవాని సురేష్, నాతి మంజులశ్రీనివాస్, చిరగోని శ్రీశైలం,సుంకరి యాదగిరి గౌడ్, రాచకొండ కిష్టయ్య, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్,కొలను సతీష్ గౌడ్, కొయగూర నర్సింహ,బొంతల రామకృష్ణారెడ్డి, మారగోని శివశంకర్, బైకాని నాగరాజు, ముద్దసాని వెంకటరమణారెడ్డి, గోలి అంజయ్య పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతను నిలబెట్టిన ఘనత బ్రాహ్మణ సమాజానిదే ..



-మంచి పద్దతుల్లో ఉండేందుకు ఆధ్యాత్మికత అవసరం

-మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** బ్రాహ్మణులు, రైతుల కష్టాలను గుర్తించిన నేత ముఖ్యమంత్రి కేసిఆర్ అని, ఆధ్యాత్మికను నిలబెట్టిన ఘనత బ్రాహ్మణ సమాజానిదేనని ఆకలిని, దారిద్ర్యాలను పారద్రోలిన విధానమే కేసిఆర్ పరిపాలన దక్షతకు నిదర్శనమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలోని దురాజ్‌పల్లి వద్ద రూ.2.50కోట్లుతో నిర్మించిన విప్రహిత బ్రాహ్మణ సదన్‌ను ఆదివారం ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడారు. బ్రాహ్మణ సమాజ సంక్షేమాన్ని కాంక్షిస్తూ వారి కోసం ఒక కేంద్రం ఏర్పాటు చేసుకోవడం దేశంలోనే గోపనపల్లి తరువాత సూర్యాపేటకు దక్కిందన్నారు. బ్రాహ్మణ సంక్షేమంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కులానికి పెద్దవారైనా బ్రాహ్మణుల్లో ఎంతో మంది పేదలున్నారని అన్నారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఏర్పాటు చేసి రూ.100కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ నిధులతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేద, బ్రాహ్మణ కళ్యాణాలకు ఉచితంగా ఇచ్చే వేదికగా ఈ భవనం ఉపయోగపడు తుందన్నారు. అధ్యాత్మికతను నిలబెట్టిన ఘనత బ్రాహ్మణ సమాజానిదేనని అన్నారు. సమాజమే మంచి పద్దతుల్లో నడవాలంటే ఆధ్యాత్మికత అవసరమన్నారు. తలసరి ఆదాయం విద్యుత్ వినియోగాలలో దేశంలో తెలంగాణ నెంబర్ 1 అన్నారు. ఈ భవన నిర్మాణానికి ఎకరం భూమిని డా.రామయ్య కుటుంబసభ్యులు విరాళంగా అందజేసి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన కుటుంబసభ్యులకు నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో ఆలయాలకు పూర్వవైభవం వచ్చిందని వారన్నారు. అర్చక ఉద్యోగులకు అత్యుత్తమమైన వేతనం ఇస్తున్నట్లు తెలిపారు. రూ.1400 కోట్లు వెచ్చించి యాదాద్రా దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి బ్రాహ్మణులు అండగా నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు పదవుల లింగయ్యయాదవ్, బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ కే.వీ.రమణాచారి, సభ్యులు సముద్రాల వేణుగోపాలాచారి, బ్రాహ్మణపరిషత్ వైస్ చైర్మన్ జ్వాలా నర్సింహారావు, కలెక్టర్ ఎస్.వెంకటరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### వెంకటేశ్వరస్వామి ఆలయానికి మహర్ధశ

సూర్యాపేట జిల్లా కేంద్రంలో అత్యంత ప్రాశస్త్యం కలిగిన శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయానికి మహర్ధశ కలగనుంది. రూ.12కోట్లు అంచనా వ్యయంతో ఆలయ అభివృద్ధి విస్తరణ పనులకు విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అంకురార్పణ చేసిన సంగతి తెలిసిందే. అభివృద్ధి విస్తరణ పనులకు 2021 ఆగష్టు 23న త్రిదండి చిన్నజీయర్‌స్వామితో భూమి పూజ చేయించారు. ఆదివారం మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డిలు వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి ఆధునీకికరణ పనులన పరిశీలించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ విస్తరణకు అభివృద్ధి పనులకు రూ.5కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ రమణాచారి ప్రకటించారు. ఆలయ అభివృద్ధికి తన వంతుగా రూ.40లక్షలు అందజేస్తున్నట్లు మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ప్రకటించారు. బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేశారు.

# వృద్ధులకు ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ అవకాశం

-1201 పోలింగ్ కేంద్రాలకు ర్యాంపుల ఏర్పాటు

-ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు

-జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



**ప్రభాతవార్త, సూర్యాపేట :** 80 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ 80 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, ఎన్నికల అధికారులే ఇంటికి వచ్చి బ్యాలెటన బాక్స్‌లో వేసే విధంగా సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. వయోవృద్ధులు పోలింగ్ కేంద్రాలకు ఓటు వేయడానికి వాహన ఏర్పాట్లు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 1201 పోలింగ్ కేంద్రాలలో వృద్ధుల కోసం ర్యాంపులు ఏర్పాటు, ఓటర్ల నిష్పత్తి ప్రకారం వీల్ చైర్ల ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ, సంరక్షన్ చట్టంపై వయోవృద్ధులందరూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రతి గురువారం వయోవృద్ధులందరూ ఈ సేవలు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. వయోవృద్ధులు తమ సమస్యలను మెయింటినెన్స్ ట్రిబ్యునల్ ఆర్డిఓలు, జిల్లా అప్పిలేటివ్ ట్రిబ్యునల్ కలెక్టర్ ద్వారా వారి యొక్క సమస్యలను పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. తమ సమస్యలపై వయోవృద్ధులు నేరుగా కార్యాలయంలో కలవచ్చని కలెక్టర్ తెలిపారు. నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందే వరకు జలసాధన ఉద్యమం నడిపించి అందరినీ కాపాడిన బుచ్చెర్ల సత్యనారాయణని డిస్టిక్ ఎలక్షన్ బాండ్ అంబాసిడర్‌గా నియమించడం జరిగిందని, అలాగే డిస్టిక్ ఎలక్షన్ ఐకాన్‌గా నేషనల్ వాలీబాల్ ప్లేయర్ చండా సుధాకర్ రెడ్డి ఐకాన్‌గా ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా డిస్టిక్ ఎలక్షన్ బాండ్ అంబాసిడర్ బుచ్చెర్ల సత్యనారాయణ మాట్లాడుతూ.. వృద్ధులందరూ తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అలాగే ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు వేయాలని ఆయన కోరారు. ఓటు చాలా విలువైందని, వజ్ర ఆయుధంతో సమానమని, ఆలోచించి మంచి సమాజ నిర్మాణానికి దోహదపడాలన్నారు. వయోవృద్ధులకు లైఫ్ లాంగ్, లైఫ్ ఇన్సూరెన్స్ ఉండే విధంగా చూడాలని, ఈ విన్నపాన్ని ప్రభుత్వం వరకు తీసుకుపోవాలని జిల్లా కలెక్టర్‌కు కోరారు. డిస్టిక్ ఎలక్షన్ ఐకాన్ సిహెచ్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటు విలువను ఓటు వల్ల ఉపయోగాలని వారికి వివరించారు. ప్రపంచ వవయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ జ్యోతి, పద్మ, డిఆర్‌డిడిఓ కిరణ్ కుమార్, జిల్లా విద్యాధికారి అశోక్‌కుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్, వయోవృద్ధుల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.రామచంద్రారెడ్డి, జి.విద్యాసాగర్, ఎస్‌ఏ హమీద్ ఖాన్, వీరయ్య, అధికారులు, వయోవృద్ధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు సూర్యాపేట జిల్లాకు మంత్రి కేటీఆర్

– 517 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న మంత్రి

– 804 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ

– ఐటీ హాబ్, ఎస్‌టిపిఎఫ్ఎస్‌టిపి ప్లాంట్స్, మున్సిపల్ కాంప్లెక్స్ భవనాలు ప్రారంభం



**ప్రభాతవార్త, సూర్యాపేట :** రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ సోమవారం సూర్యాపేటకు రానున్నారు. ఉదయం 11 గంటలకు హెలికాప్టర్ ద్వారా ఎస్వీ డిగ్రీ కళాశాల మైదానానికి చేరుకోనున్న కేటీఆర్ 11:15 నిమిషాలకు పాత కలెక్టరేట్ భవనంలో ఐటి హబ్‌ను ప్రారంభిస్తారు. అనంతరం 11:45 గంటలకు 118 కోట్లతో నిర్మించిన ఎస్టిపి ప్లాంట్‌ను, పట్టణ ప్రగతిలో భాగంగా నాలుగు కోట్ల వ్యయంతో నిర్మించిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ భవనాలను, మహిళా కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించి జాతికి అంకితం చేస్తారు. అక్కడే ఎఫ్ఎస్‌టిపి ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం 316 కోట్లతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు, నాలుగున్నర కోట్లతో మున్సిపాలిటీ విలీన గ్రామాలకు వాటర్ పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. అత్యాధునిక సదుపాయాలతో నిర్మించనున్న ధోబిఘాట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం, మున్సిపాలిటీలోని పలు వార్డులలో ప్యాకేజీ వన్, ప్యాకేజీ టు కింద సిసి, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. 12 గంటలకు కొతన బస్టాండ్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ వరకు ర్యాలీగా వెళ్లి పట్టణానికి చెందిన 804 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం పట్టాలను పంపిణీ చేస్తారు. ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. కేటీఆర్ రాక సందర్భంగా సూర్యాపేట పట్టణం అంతా గులాబీమాయంగా మారింది. సూర్యాపేట శాసనసభ్యులు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే అన్ని ఏర్పాటు పూర్తయ్యాయి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలతో దోమలరహిత పట్టణంగా సూర్యాపేట మారనుంది.

# వయోవృద్ధుల సంక్షేమ కోసం

## అన్ని చర్యలు తీసుకుంటున్నాం: కలెక్టర్ ఆర్.వి.కర్ణన్






**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** వయోవృద్ధుల సంక్షేమ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. నల్లగొండ పట్టణంలో ప్రత్యేకంగా డేకేర్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన వయోవృద్ధులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల సమస్యలపై డివిజన్ స్థాయిలో ఇప్పటికే మూడు ట్రిబ్యునల్ ఉన్నాయి. అధనంగా చండూరు డివిజన్ ఏర్పాటు అయినందున వయోజన సంక్షేమానికి ఆర్డీఓల స్థాయిలో ప్రత్యేక ట్రైబునల్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. వయోవృద్ధుల సమస్యలను ముఖ్యంగా భూ సంబంధిత విషయంలో తలెత్తుతున్నాయని అన్నారు. అనంతరము 80 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులను జిల్లా కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ మన జిల్లా కలెక్టర్ వృద్ధులంటే ఎనలేని గౌరవం అన్నారు. వారు గతంలో పనిచేసిన జిల్లాలో సంగం సభ్యుల ద్వారా తెలుసుకున్న విషయం ఏమిటంటే వారు ఏజిల్లాలో పని చేసిన వృద్ధుల కోసం డే కేర్ సెంటర్‌లు ప్రారంభిచిన ఘనత వారికి ఉందన్నారు. అదేవిధంగా మన జిల్లాలో కూడా డే కేర్ సెంటర్లు ప్రారంభించాలని ఆయన కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లికార్జున్, ప్రతినిధులు సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్, మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ అధికారి నాగిరెడ్డి,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పర్యటన భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్.పి



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** నేడు రాష్ట్ర మున్సిపల్, ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జిల్లా పర్యటన సందర్భంగా యన్.జి కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభ ప్రాంగణాన్ని అన్నపర్తి బెటాలియన్ నందు హెలిప్యాడ్ భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్.పి. కె. అపూర్వరావు పరిశీలించారు. అనంతరం అధికారులకు భద్రతా ఏర్పాట్లపై లక్ష్మిగార్డెన్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఐటి హబ్ పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాల శంకుస్థాపనకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ట్రాఫిక్ డైవర్షన్, సభ ప్రాంగణాన్ని వచ్చేవారి పార్కింగ్ తదితర అంశాలపై ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వర్తించాలని విధులో ఉన్న పోలీస్ అధికారుల సిబ్బంది సంయమానం పాటించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర మంత్రి పర్యటన సజావుగా అయ్యేటట్లు చూడాలని పోలీసు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్‌బి డిఎస్‌పి సోమ్‌నారాయణ్ సింగ్, నల్లగొండ డిఎస్‌పి శ్రీదర్‌రెడ్డి, మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి, డిసిఆర్‌బి డిఎస్‌పి సైదానాయక్, డిటిసి డిఎస్‌పి విఠల్‌రెడ్డి, సిఐలు, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# దర్శనీయ క్షేత్రం...


# గాంధీ మహాత్ముని ఆలయం..

కనిపించని దేవుడి కన్నా.. కనిపించే దేవుడేమిన్న.

గాంధీలో దైవత్వాన్ని గుర్తించిన ప్రముఖులు

ఎదుటివారిలో కనబడని దైవత్వం ఎక్కాడా కనబడదు..



### గాంధీలో దైవత్వం.. గాంధీకి గుడి.

**చిట్యాలరూరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** హింసకు తావులేకుండా ఒక్కడే తానై ముందుకు నడుస్తూ కోట్లాది మంది ప్రజలకు స్పూర్తిగా నిలిచి శాంతి,అహింసను ఆయుధాలుగా చేసుకొని అహింసాపద్ధతిలో దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిన సమరయోధుడు, జాతిపిత మోహన్‌దాస్ కరంచంద్‌గాంధీ. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించటంలో ముందుండి ఉద్యమాన్ని నడిపించిన గాంధీని దేశ జాతిపితగా ప్రజలు సంబోదిస్తారు.పరుల బాధలను తన బాధలుగా భావించగలిగిన వారే అసలైన మహనీయులుగా బలంగా నమ్మి ఆచరించారు. గాంధీ. ఆయనలో దేశ ప్రజలు మహాత్ముడిగా భావించి ఎంతో ప్రేమతో ఆయనను మహాత్మాగాంధీ అని పిలుచుకుంటున్నారు. గాంధీ సిద్ధాంతాలను భావి తరాలకు తెలియజేసేందుకు ఆయన అభిమానులు ఏకంగా మహాత్మాగాంధీకి గుడిని కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

### నిజమే..గాంధీకి గుడి కట్టించారు..

మహాత్మాగాంధీపై వున్న అభిమానంతో భగవంతుడితో సమానంగా భావించి మహాత్మాగాంధీకి గుడిని కట్టించారు.తెలంగాణ రాష్ట్రంలోని నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో గాంధీ గుడిని నిర్మించబడింది. గాంధీ గుడిలో నిత్యం మహాత్మాగాంధీకి పూజలు నిర్వహిస్తున్నారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయనను స్మరించుకుందాం.భగవంతుడు కనపడదు.ఏదుటివారిలో చేసే సాయంలో కనబడతాడు. అందుకే కనిపించని దేవుడి కన్నా కనిపించే దేవుడే మిన్న అంటారు. శ్రీకృష్ణులు,శ్రీరాములు,ఏసుక్రీస్తు, గౌతమబుద్ధుడు, మహావీరజైన్, శ్రీషిర్డీ సాయిబాబా మానవరూపంలో జన్మించి దైవత్వాన్ని మూర్తీభవించబడ్డారు. సత్యం అహింసా, శాంతి అంటూ ప్రతిఒక్కరూ సత్యాన్ని ఖిపలుకుతూ హింసను విడనాడి శాంతియుతంగా జీవించాలంటూ జాతిపిత మోహన్ దాస్ కరమ్ చంద్‌గాంధీ నోట పలికిన మాటలు, గాంధీలోని దైవత్వంలో ఆయనకు గుడిని చట్టాలనే ఆలోచనతో మహాత్మా చారిటబుల్ ట్రస్ట్ పేరిట ట్రస్టును ఏర్పాటు చేసి దాతలు అందించిన విరాళాలతో నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలో పెద్దకాపర్తి వద్ద జాతీయ రహదారి పక్కన గాంధీగుడి నిర్మించారు. నల్గొండ జిల్లాలోని పెద్దకాపర్తి వద్ద, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాకు చెందిన మోర శ్రీపాల్‌రెడ్డి, మోర భూపాల్‌రెడ్డిలతో పాటు మరికొంత మంది కలిసి మహాత్మా చారిటబుల్ ట్రస్టు ఏర్పాటుచేసి గాంధీ గుడిని నిర్మించారు.

### గాంధీ గుడి ప్రత్యేకత ...

ఆలయంలో మేలైన నల్లరాతితో చేసిన గాంధీ విగ్రహం, ధర్మచక్రం ప్రతిష్టించారు.గుడి కింది అంతస్తులో ధ్యాన మందిరం, సమీపంలో పంచభూతాలు,నవగ్రహా దేవతల విగ్రహాలను నెలకొల్పారు. వీటితోపాటు తులసీ కోటను ఏర్పాటు చేశారు. గుడిలో పూజల అనంతరం డ్రై ఫ్రూట్స్‌తో చేసిన ప్రసాదాన్ని అందించటం ప్రత్యేకత. ఈ గుడిలో జైన దిలావర్ లో ఉపయోగించే ఘంటానాదం ఉంటుంది. దీనిని సుత్తితో కొట్టినప్పుడు ఓం అనే శబ్దంతో ఆలయ ప్రాంగణం మారుమోగుతోంది.

### గాంధీలో దైవత్వం గుర్తించిన ప్రముఖులు..

భారతదేశానికి బ్రిటీష్ పాలకుల నుంచి విముక్తిని కలిగించేందుకు ఉప్పు సత్యాగ్రహాలు చేపట్టి హింసకు తావులేకుండా శాంతియుతంగా స్వాతంత్ర్యం కోసం దేశం మొత్తాన్ని ఒకేతాటిపైకి గాంధీ నిలిపారని, గాంధీతో దైవత్వాన్ని ఎంతో మంది గుర్తించారని, మహాత్మా చారిటబుల్ ట్రస్ట్ మోర శ్రీపాల్ రెడ్డి, గౌరవ సలహాదారు మోర భూపాల్‌రెడ్డిలు తెలిపారు.ఆనాటి కాలంలోనే గాంధీలో దైవత్వాన్ని ఎంతో మంది చూశారు.శ్రీకృష్ణుడు శ్రీరాముడు, ఏసుక్రీస్తు, గౌతమబుద్ధుడు, మహావీరజైన్, సాయిబాబా మానవ జన్మలో వారం దైవత్వాన్ని మూర్తిభవించబడ్డారు. అదేవిధంగా సత్యం,అహింస,శాంతి అని బోధించిన గాంధీలో కూడా దైవత్వం కనిపించడంతో మహాత్మా అని సంభోదించారు. ప్రముఖ శాస్త్రవేత్త ఐన్ స్టీన్, దివంగత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్, ఫ్రెంచ్ తత్వవేత్త రోలాండ్,మార్టిన్ లూథర్‌కింగ్‌లతోపాటు పలువురు గాంధీలో ఆనాడే దైవత్వాన్ని గుర్తించారు. రాబోయే తరాల వారు గాంధీకి గుడిని నిర్మిస్తారని చెప్పారు.దేశానికి స్వాతంత్ర్యం సాధించిన ఘనత గాంధీదేనని అందుకే ఆయనను ప్రజలు మహాత్మాగాంధీ అని సంబోదిస్తుంటారు. ప్రముఖుల మాటలు నిజం చేయాలనే ఆలోచనతో తాము గుడి కట్టాలని నిర్ణయించుకున్నారు.



### 2004లో మహాత్మా చారిటబుల్ ట్రస్ట్...

### నాలుగు ఎకరాల్లో గాంధీ గుడి నిర్మాణం..

మహాత్మాగాంధీకి గుడి నిర్మించాలనుకున్నాక శ్రీపాల్‌రెడ్డి, భూపాల్ రెడ్డిలతో పాటు మరి కొంతమంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాలో (ఉమ్మడి రాష్ట్రం) నరసారావుపేటలో 2004లో మహాత్మాచారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేశారు. ట్రస్టీగా మోర శ్రీపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడుగా మోర భూపాల్ రెడ్డి, ట్రస్టీలుగా డాక్టర్ చిట్టాల సీత, డాక్టర్ మోర రాణా, డాక్టర్ మోర వీణ, కార్యదర్శులుగా పారుపల్లి వెంకటకృష్ణారావు, సంగోజు నాగరాజు, సైకం నర్సారెడ్డిల బృందం నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద జాతీయ రహదారి పక్కన సుమారు 4 ఎకరాల భూమిని కొనుగోలు చేసి గాంధీ గుడిని నిర్మించేందుకు ప్రయత్నాలు చేశారు. 4 ఎకరాల విశాలమైన ప్రాంతంలో 2012 అక్టోబర్ 2వ తేదీన సర్వమత ప్రార్ధనలతో గాంధీ గుడి నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. నిర్మాణం పూర్తయ్యాక గాంధీ విగ్రహాన్ని 2014 సెప్టెంబరు 15వ తేదీన శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, అర్చనలు, హోమాలను నిర్వహించి గర్భగుడిలో ప్రతిష్టాపన చేశారు.

### మహాత్మాగాంధీకి నిత్యపూజలు...

దేవాలయాల్లో దేవుడికి భక్తులు పూజలు నిర్వహించే మాదిరిగా గాంధీ గుడిలో మహాత్మాగాంధీకి నిత్యం పూజలు, దూపదీప నైవేద్యాలు జరుపుతుంటారు. పూజారి ఉదయం, సాయంకాలం గర్భ గుడిలోని గాంధీ విగ్రహానికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి హారతి ఇస్తారు. జాతీయ రహదారి వెంబడి వెళ్లే ప్రయాణీకులు, స్థానికులు గాంధీ గుడిని సందర్శించి మహాత్మాగాంధీకి పూజలను నిర్వహిస్తుంటారు.

### గాంధీ ఆలయంలో ప్రశాంతత ....

దేవాలయానికి వెళితే వచ్చే ప్రశాంతత లాగానే గాంధీ గుడికి వెళ్తే కూడా అంత ప్రశాంతత కలుగుతుంది. ఆలయంలోకి వెళ్లగానే గర్భగుడిలోని గాంధీ విగ్రహాన్ని చూసిన భక్తులు మహాత్మున్ని చూసినట్లుగా భావిస్తుంటారు. ప్రశాంత వాతావరణంలో ఉన్న గుడిలో పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు ఆలయంలో ప్రశాంతతను పొందుతున్నారు. గాంధీకి గుడిని కట్టించటం అందులో ఆయనకు పూజలు నిర్వహించటం ఆనందంగా ఉందని భక్తులు భావిస్తున్నారు.

### గర్భగుడి చుట్టూ 30 పవిత్ర పుణ్యక్షేత్రాల మట్టి....

జీవితకాలంలో కనీసం ఒక్కసారైనా దేశంలోని పుణ్యక్షేత్రాలను దర్శించాలని ఎంతో మందికి కోరిక ఉంటుంది. అలాంటి కోరికను నెరవేర్చేందుకు ఆలయ ట్రస్టీలు దేశంలోని పవిత్ర పుణ్యక్షేత్రాల నుండి మట్టిని సేకరించి గాంధీ గుడిలో గర్భగుడి చుట్టూ గోడకు అమర్చారు. జమ్ము వైష్ణవి దేవి, మధుర శ్రీకృష్ణ, ఉజ్జయిని మహాకాళేశ్వర్, గువాహతి కామాఖ్య, త్రివేణి సంఘమం, కలకత్తా కాళి, పూరి జగన్నాధ్, హరిద్వార్, కేదార్నాథ్, బద్రీనాథ్, తిరుమల తిరుపతి, కంచి కామాక్షి, మధురై మీనాక్షి, చిదంబరం, రామేశ్వరం, ముంబాదేవి, సిద్ధ వినాయక, మహాలక్ష్మి, అనంతపద్మనాభస్వామి ఆలయాలతో పాటు హాజీ అలీదర్గా, భోధగయా, జైనదిలవార్, మహాత్మాగాంధీ జీవితంతో ముడిపడి ఉన్న పోరుబందరు, సబర్మతీ వార్ధా, గాంధీ స్మృతి,రాజ్‌ఘాట్‌లతోపాటు పలు పుణ్యక్షేత్రాల పవిత్రమైన మట్టిని భక్తుల సందర్శనార్థం గర్భగుడి చుట్టు పేటికలలో అమర్చబడింది.

### పవిత్ర గ్రంథములు...

అన్ని మతాలకు చెందిన వారికి గాంధీ గుడికి ఆహ్వానం అంటూ పవిత్ర గ్రంథములను గుడిలో ఏర్పాటు చేశారు. భగవద్గీత, ఖురాన్, త్రిపీఠకములు, జైనవాణి, గురుగ్రంథ్, గాంధీజీ రచించిన సత్యశోధన ప్రతులను గుడిలో భక్తుల కోసం ఏర్పాటు చేశారు. గుడికి వచ్చిన భక్తులు గ్రంథపఠనం చేస్తుంటారు. పంచభూతములు మందిరం.. సృష్టికి కారకమైన పంచ భూతములకు గాంధీ గుడి ఆవరణలో గుడి ఏర్పాటు చేశారు. గాలి, నీరు, నింగి, అగ్ని, భూమి కొలువైన విధంగా విశిష్టంగా ఏర్పాటు చేయబడినది. ప్రకృతి కరుణించాలని వ్యవసాయ సాగు రైతులను, అందరిని సంతోషంగా వుండాలని పచ్చదనం వెల్లివిరియాలని, ధాన్యపు రాశులు తమ ఇంట నిండాలని భక్తులు పంచభూతములను, దర్శించుకుని మొక్కుకుంటారు.

### నవగ్రహములు...

దేవాలయంలో నవగ్రహములను ఏర్పాటు చేసే విధంగా గాంధీ గుడిలో నవగ్రహములకు గుడి నిర్మించారు. నవగ్రహ దేవతలు కొలువైన విధంగా గుడిని నిర్మించగా భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహిస్తుంటారు.

మొక్కులు తీర్చే చెట్టు:

ఆలయానికి వెళ్లే భక్తులు తమ మొక్కులు తీరాలని కోరుకుంటారు. అదే విధంగా గాంధీ గుడిలో మహాత్మాగాంధీకి పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు తమ కోరికలను తీరాలని మహాత్మాగాంధీని వేడుకుని ఆలయం వెలుపలున్న మొక్కులు తీర్చే చెట్టుకు ముడుపులు కడుతుంటారు. తమ కోరికలు నెరవేరాలని ఆలయంలో కంకణధారణ పూజా కార్యక్రమాలు నిర్వహించాక మనసులో గాంధీ దేవుడ్ని స్మరిస్తూ అభీష్ట సిద్ధి కొరకు కోరికలను కోరుకుని వట వృక్షమునకు (మర్రి) భక్తులు ముడుపులను కడుతుంటారు.

### ధ్యాన మందిరం....

ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరికి ధ్యానం ఎంతో అవసరమని మహాత్మాగాంధీ చెప్పేవారు. గాంధీ గుడికి వచ్చే భక్తులు ప్రశాంత కోసం ధ్యాన మందిరంలో ధ్యానం చేసేందుకు విశాలమైన మందిరాన్ని ఏర్పాటు చేశారు. శ్వేత వర్ణంలో ధ్యాన ముద్రలో ఉన్న గాంధీ విగ్రహం ఎదుట భక్తులు ధ్యానం చేసుకుంటారు. ధ్యానంతో మెదడు, మనసుకు ఎంతో ప్రశాంతత కలుగుతుంది.

### గాంధీ గుడికి ఎలా చేరుకోవాలి....

ఈ గాంధీగుడి జిల్లా కేంద్రం నల్లగొండ నుంచి 32 కి.మీ. దూరంలో 65వ నంబర్ జాతీయ రహదారిపై ఉంది. చిట్యాల నుంచి హైదరాబాద్ వైపునకు వెళుతుండగా పెద్దకాపర్తి గ్రామ శివారులో ఈ ఆలయం కనిపిస్తోంది. ఈ రహదారిపై నిత్యం వాహనాల రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ గుడి ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు తెరిచే ఉంటుంది.గాంధీకి గుడి కట్టడం జీవితంలో మరువలేనిది:మోర శ్రీపాల్‌రెడ్డి, మహాత్మా చారిటబుల్ ట్రస్ట్, ట్రస్టీగాంధీ కూడా భగవంతుడే. ఎంతో మంది గాంధీలో దైవత్వాన్ని చూసి మహాత్మా అన్నారు. గాంధీకి గుడి కట్టాలనే ఆలోచన రావడం ఎంతో సంతృప్తినిచ్చింది. గుడిని కట్టి ప్రారంభించాక,పూజలు ప్రారంభించడం చెప్పలేనిది. గాంధీ గుడి నిర్మాణం తన జీవితంలో మరువలేనిది. ఆత్మ సంతృప్తి కలిగింది.ఎదుటివారిలో కనిపించని దైవత్వం ఎక్కడా కనబడదు: మోర భూపాల్‌రెడ్డి, మహాత్మా చారిటబుల్ ట్రస్ట్, గౌరవ అధ్యక్షుడు ఆపదలో ఉన్న వారికి సహాయం చేసి ఆదుకోవడంలో ఉన్న సంతృప్తి ఎందులోనూ ఉండదు. ఎదుటివారిలో కనిపించని దైవత్వం ఎక్కడా కనబడదు. సాయం చేసిన వారిని ప్రతిఒక్కరూ దేవుడిగా చూస్తారు. ప్రతిఒక్కరూ ఎదుటివారిలో దైవత్వాన్ని చూడాలి.

# ఐదేళ్లలో బిఆర్ఎస్ నియోజకవర్గ అభివృద్ధి చేసిందేమిలేదు

త్రిపురారం,1అక్టోబర్,(ప్రభాతవార్త): తన హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని,బిఆర్ఎస్ నాయకులు కొత్తగా చేసిందేమి లేదని సీఎల్పీ మాజి నేత కుందూరు జానారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎంపిపి అనుముల పాండమ్మ నివాసంలో మండల పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా నియోజకవర్గంలో రహదారులు , విద్యుత్ సాగునీరు.విద్య వైద్య రంగాలలో చేసిన అభివృద్ధే తప్ప ఐదేళ్లలో బిఆర్ఎస్ నియోజకవర్గ అభివృద్ధి చేసిందేమి లేదన్నారు.ఈ విషయం కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలన్నారు. బిఆర్ఎస్ అవినీతి మయమైందని,హామీల అమలులో ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు.రాబోయే ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు.రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జయవీర్‌రెడ్డి మాటాడుతూ స్థానిక ఎమ్మెల్యే



తన స్థాయికి మించి మాట్లాడుతున్నారని, రాబోయే ఎన్నికల్లో ప్రజల తిరస్కారం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడిన‌డ, నిడమనూరు మండల పార్టీ అధ్యక్షులు అంకతి సత్యం,ఆలంపల్లి జానయ్య, అనుముల వెంకట్‌రెడినడ, కసిరెడ్డి నరేష్, చిలముల శీను, తదితరులు పాల్గొన్నారు.




## మేరు సంఘం బలోపేతానికి కృషి చేస్తా

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 1 (ప్రభాతవార్త



మేరు కులస్తుల సంఘం బలోపేతానికి కృషి చేస్తానని నూతన పట్టణ అధ్యక్షులు సింగు కృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక కనకదుర్గఫంక్షన్‌హాల్‌లో మేరు కులస్తుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటిలో అధ్యక్షులుగా కృష్ణ, ఉపాధ్యక్షులుగా డీకొండ ప్రసాద్, కార్యదర్శిగా అదిమూలం వేణు, కోశాధికారిగా పానుగంటి రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలో ఉత్తమ ప్రతిభ చూపిన టంగుటూరి సాయితేజ, ఉత్తమ ఉపాధ్యాయులుగా బిరుదు పొందిన తాళ్ల రమేష్, రిటైర్డ్ ఆర్మీ దోమకొండ సుధాకర్, ఆర్మీ పానుగంటి రవిలను తెలంగాణ రాష్ట్ర జెఎసి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోన తెలంగాణ రాష్ట్ర మేరు జెఎసి నాయకులు మునగాల రాము, పట్టణ మేరు గౌరవాధ్యక్షులు గుంటి శివయ్య, దోమకొండ సుధీకర్, తాళ్ల వసంతం, సింగు విష్ణు, సంతోష్, మునగాల శ్రీను, సింగు వెంకటేశ్వర్లు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం నాగారం మండల కమిటీ ఎన్నిక

నాగారం 01 (ప్రభాతవార్త



మండల పరిధిలోని నాగారం బంగ్లాలో పద్మశాలి సంఘం నూతన మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పద్మశాలి సంఘం నూతన మండల అధ్యక్షుడిగా పసునూర్ గ్రామానికి చెందిన వనం ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా అవిరేని రాంబాబు, గౌరవ అధ్యక్షుడిగా వనం యాదగిరి, సంయుక్త కార్యదర్శిగా పసునూరి పురుషోత్తం, కోశాధికారిగా తుమ్మ ఆంజనేయులు, యూత్ అధ్యక్షుడిగా వనం వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడిగా కర్నాటి సత్యనారాయణ, యూత్ ప్రధాన కార్యదర్శిగా శ్రీను, కోశాధికారిగా సురేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పం శ్రీనివాసరావు నియామకపత్రాలను అందజేశారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వనం ప్రవీణ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పద్మశాలి సంఘం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుగందర్, వెంకన్న, పద్మశాలి సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంలో ప్రజా భాగస్వామ్యం కీలకం

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 1 (ప్రభాతవార్త



ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి, పారిశుద్ధ్యంలో ప్రజా భాగస్వామ్యం కీలకమని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు ఆదివారం నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ మండలంలోని బాదలాపురంలో నిర్వహించిన పారిశుద్ధ్య కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ హిసేవ కార్యక్రమాల ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ప్రజా ప్రభుత్వంలో ప్రజలే అభివృద్ధి ప్రధాతలని, స్థానిక పాలకులు, అధికారులు ప్రజాభాగస్వామ్యంతో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదే విధంగా మండలంలోని పలు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి శ్రమదానం కార్యక్రమాలు చేపట్టారు. ప్రస్తుత గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వీరారెడ్డి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, స్వయం సహాయక సంఘం మహిళలు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అరు గ్యారెంటి పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిక

మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 1 (ప్రభాతవార్త

కాంగ్రెస్ అరు గ్యారెంటి పథకాలకు ఆకర్షితులై సుమారు 50 కుటుంబాలకు చెందిన సుమారు 200మంది ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) వేములపల్లి ఎంపిపి పుట్టల సునీత అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వివిధ పార్టీలకు చెందిన భవాని తాపీ మేస్త్రీల యూనియన్‌కు చెందిన అధ్యక్షుడు పిడతల వెంకటరత్నం, కోశాధికారి కోట సుందర్‌తో పాటు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పెద్దపంగు రాము, పుట్టల శ్రీనివాస్, పగడాల శ్రీను, కత్తుల బిక్షం, శ్రీనివాస్‌రెడ్డి, బొంగర్ల నాగయ్య తదితర కుటుంబాలు ఉన్నాయి. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన అరు గ్యారెంటి పథకాలు తెలంగాణ ప్రజలకు ఎంతో మేలు చేసేవిగా ఉన్నాయని, ప్రజలు ఆ పథకాల పట్ల పూర్తి నమ్మకం కలిగి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపిపి రావు ఎల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్ముడబోయిన అర్జున్, మాజీ సర్పంచులు నాగవెల్లి మధు, రేగట్టే రవీందర్‌రెడ్డి, పగడాల సుధాకర్, పుట్టల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆలేరు, అక్టోబర్ 1, (ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రంలో శ్రీ రామకృష్ణ విద్యాలయం 1995/96 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున స్థానిక ప్రకాష్ గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 27 సంవత్సరాలు అనంతరం కలుసుకున్న సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని తమకు విద్యార్థులకు నేర్పించిన ఉపాధ్యాయులకు బండి రాజుల శంకర్‌సార్, లక్ష్మీ నర్సయ్య, లకు జూకంటి రమేష్, పెరపు శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొలనుపాక గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, గుండ్ల గూడెం సర్పంచ్ ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి, ఎండి ఖలీల్, బండ్రు క్రాంతికుమార్, సబ్బని లక్ష్మీనారాయణ, ఎగ్గిడి సరిత, సత్యనారాయణ, ఎండీ మహమ్మద్, ద్యారాపు మురళి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంధ శ్రమదానం

త్రిపురారం,1అక్టోబర్,(ప్రభాతవార్త):



ప్రజా భాగస్వామ్యంతో స్వచ్ఛంధ శ్రమదానం చేసుకుని గ్రామాల అభివృద్ధిలో అందరం పాల్గొనాలని మండల పంచాయతీ అధికారి ధూపాటి బిక్షం రాజు అన్నారు. మహాత్మాగాంధీ 150వ జయంతి సందర్భంగా ప్రధా నమంత్రి నరేంద్రమోడి పిలుపుమేరకు స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వీధుల్లో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పారిశుధ్యపనులు చేపట్టారు.మన ఊరు మన పరిశుభ్రత మన చేతిలోనే అనే నినాదంతో మహాత్మాగాంధీ స్ఫూర్తితో అందరూ పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేందర్,వార్డు సభ్యులు ,పంచాయతీ సిబ్బంది, ప్రజలు ,అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా అన్ని గ్రామ పంచాయతీలలో,పాఠశాలల్లో,స్వచ్ఛ ఈ సేవా కార్యక్రమాలలో భాగంగా శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,స్వయం సహాయక సంఘం మహిళలు,ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పిబి రవి

త్రిపురారం,1అక్టోబర్,(ప్రభాతవార్త):



మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన పిబి.రవి,ప్రధాన కార్యదర్శిగా సలికంటి బా లక ృష్ణ లను నియమించారు.ఈ మే రకు ఆదివారం స్థానికంగా జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కుందూరు జానారెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్ ఆదేశాలు జారీ చేశారని , వారు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టతకు అందరి సహకారంతో కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు. తమ నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఆలంపల్లి జానయ్య, అనుముల వెంకట్‌రెడ్డి,కసిరెడ్డి నరేష్,చిలుముల శ్రీను,షేక్ హుస్సేన్, వెంకట్రాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

పెన్‌పహాడ్, అక్టోబర్ 1, (ప్రభాతవార్త): మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం మండల నాయకురాలు అందె వెంకటమ్మ షేక్ అంబానీ ప్రభుత్వం డిమాండ్ చేశారు. మధ్యాహ్న బోజన కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె ఆదివారం నాలుగో రోజుకు చేరుకోగా సమ్మెలో పాల్గొని మాట్లాడారు. మధ్యాహ్న బోజన కార్మికులకు ప్రతి నెల సమాన పనికి సమాన వేతనం అందించాలని, పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థులకు ఇచ్చే చార్జీలను పెంచాలని కోరారు. ఈ



కార్యక్రమంలో సరస్వతి, ధనలక్ష్మీ, సైదమ్మ, సాయమ్మ, మానస, గోవిందమ్మ, ఎల్లమ్మ, జానకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

సూర్యాపేట,అక్టోబర్01(ప్రభాతవార్త): రాజకీయాలకు అతీతంగా ఎంపిక.లాటరీ పద్ధతి ద్వారా 804 మంది ఎంపిక.రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి.పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. ఆదివారం కలెక్టరేట్ లో రెండు పడకల గదుల గృహ లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావుతో కలిసి లాటరీ పద్ధతి ద్వార లబ్ధిదారుల పిల్లలతో డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లబ్ధిదారుల



ఎంపిక పారదర్శకంగా చేపట్టామని పేర్కొన్నారు. రెండో విడతలో ముందుగా 804 మందికి లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి మిగిలిన వారికి అందజేస్తామని ఇళ్ల రాని వాళ్ళు నిరాశ చెందవద్దని త్వరలో అందిస్తామని హామీ ఇచ్చారు. సూర్యాపేట పట్టణానికి ఇప్పటి వరకు 14 వందల కోట్లు తెచ్చి ఎన్నో రంగాల్లో అభివృద్ధి చేశామని తెలిపారు. పట్టణంలో నెలకు వివిధ రకాల పింఛన్ల కింద దాదాపు రూ. 3 కోట్ల 70 లక్షల రూపాయలు అందిస్తున్నామని అన్నారు. జిల్లాలో 3 వేల మందికి గృహ లక్ష్మీ పథకం అమలు చేశామని అన్నారు. జిల్లాలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి జరుగుతుందని పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో వార్డుల వారీగా లబ్ధిదా రుల ఎంపిక కార్యక్రమం జరిగి ంది.ఈ కార్యక్రమంలో తుం గతుర్తి శాసన సభ్యులు గదారి కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ ఏ. వెంకట్ రెడ్డి, గ్రంథాలయం సంస్థ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పి. అన్నపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, ఆర్.డి.ఓ వీర బ్రహ్మ చారి, టబ్బు నాగభూషణం, వార్డు కౌన్సిలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయానికి విరాళం అందజేత

పెన్‌పహాడ్, అక్టోబర్ 1, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని మాచారం గ్రామంలో నిర్మిస్తున్న సీతారామచంద్రస్వామి దేవాలయానికి గ్రామానికి చెందిన ముదిరెడ్డి రంగారెడ్డి లలిత దంపతులు రూ.1,00116 విరాలాన్ని ఆలయ కమిటీ చైర్మన్ సర్పంచ్ బొలక బొబ్బయ్యకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి దాతలు విరాళం అందించడం అభినందనీయమని అన్నారు. దాతలు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొల్క దేవయ్య, పల్లె సైదులు, వీరబోయిన సైదులు, సోమయ్య, అంజయ్య, సందీప్, పేరం మదు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత

తుంగతుర్తి 01 (ప్రభాతవార్త): వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరు దయా గుణం కలిగి ఉండి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తహసీల్దార్ యాదగిరిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని వృద్ధులకు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులను ప్రేమించడంతో పాటు వారిని గౌరవించే విధంగా ప్రతి ఒక్కరు వ్యవహరించాలని అన్నారు. వృద్ధులు వారి జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని కష్టసుఖాలను ఎదుర్కొన్నారని అన్నారు. ప్రతి ఒక్కరు వయో వృద్ధులైన తమ తల్లిదండ్రుల పట్ల ప్రేమ దయ కలిగి వారికి సేవ చేయాలన్నారు. వృద్ధుల పట్ల తమ కుమారుల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించి ఇబ్బందులకు గురి చేసినట్లు ఫిర్యాదు వస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని అన్నారు. వృద్ధులు ఓటర్ పోలింగ్ కేంద్రాలకు రాకున్న ఓటు



హక్కు వినియోగించుకునేటట్లు ప్రభుత్వం నిబంధన తయారు చేసిందని తెలిపారు. ఇందుకోసం వయో వృద్ధుల కోసం పోలింగ్ కేంద్రాల్లో వీల్ చైర్ పోస్టల్ బ్యాలెట్‌తో పాటు వారికి ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ చేతుల మీదుగా వృద్ధులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సూపరిండెంట్ అల్లాపుద్దీన్, వయో వృద్ధులు ఒరుగంటి సత్యనారాయణ, సంతోష్, సామ సత్యనారాయణ, సోమయ్య, వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల మహిళా అధ్యక్షురాలుగా సంధ్యా

పెన్‌పహాడ్, అక్టోబర్ 1, (ప్రభాతవార్త): బీజేపీ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలుగా లింగాల గ్రామానికి చెందిన మామిడి సంధ్య శనివారం ఎన్నికయ్యారు. ఈ ఎన్నికను పార్టీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వ హించి ఆయన చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించినట్లు మండల పార్టీ అధ్యక్షులు పోకల



రాములు, మండల ఇంచార్జి పోకల వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మదు ఆదివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ తన ఎన్నిక పట్ల సహకరించిన నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సంధ్య ఎన్నిక పట్ల పలువురు నాయకులు కార్యకర్తలు ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి మధు, చెన్న రమణారెడ్డి, రాపర్తి వెంకన్న, రంగినేని విజయ్‌కుమార్, తామూల సాయి, వెంకటేష్, రామకృష్ణ;, వెంకటేశ్వర్లు మహిళలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సహకారంతో కొండమల్లేపల్లి అభివృద్ధి

కొండమల్లేపల్లి 01 (ప్రభాతవార్త): ఈ రోజుల్లో అధికారం కోసం పాకులాడే వారు కొందరైతే ప్రజా సేవకు పరితపించే వారు మరి కొందరు ఉంటారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవకే మరి కొందరు ఉంటారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవకే పరితపించే నాయకుడు సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్ ఒకరని చెబుతున్నారు. పట్టణవాసులు. ఆదివారం మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు డివైడర్ మధ్య వేస్తున్న విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సహకారంతో అంబేద్కర్ చౌరస్తా నుండి పోలీస్‌స్టేషన్ వరకు ఎమ్మెల్యే ఎమ్మెల్యే నిధులు రూ.56 లక్షలతో 60 సెంట్రల్ లైటింగ్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దీంతో పాటు నల్లగొండ రోడ్డులో దాదాపు కిలోమీటర్ వరకు రూ.3.5 కోట్లతో నాలుగు లైన్ల సీసీ రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. దీంతో పట్టణంలోని నాలుగు ప్రధాన రహదారుల్లో రోడ్లు పూర్తి కావడంతో వాహనదారులకు, ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా ప్రయాణం చేసుకోవచ్చని అన్నారు. కొండమల్లేపల్లి పట్టణంలో సాధ్యమైనంత వరకు సీసీ రోడ్లు వేశామని మిగిలినవి దశల



వారీగా సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులు పూర్తి చేస్తామన్నారు. దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సహకారంతో కొండమల్లేపల్లి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. సిఎం కెసిఆర్ పాలనలో గ్రామాల్లో ప్రతి వీధిలో సీసీ రోడ్లకు, గ్రామాలకు బిటీ రోడ్లతో కళకళలాడుతున్నాయని అన్నారు. ఆయన వెంట ఏఈ ధర్మేంద్ర, ఈవో వీరబాబు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మహాసౌర యాగం

జాజిరెడ్డిగూడెం 01 (ప్రభాతవార్త): మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ దేవాయంలో ఆదివారం మహాసౌర యాగం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్ధన్‌రెడ్డి, నాగేశ్వరరావు, చంద్రశేఖర్, ప్రభాకర్ పటేల్, వీరారెడ్డి, మధుసుదన్‌రెడ్డి, సత్తయ్య, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మండల అధ్యక్షుడిని పరామర్శించిన ఆర్‌డిఆర్

తిరుమలగిరి 01 (ప్రభాతవార్త): కాలు గాయంతో శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తిరుమలగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్సోజు నరేష్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మరియు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, కొప్పుల వేణారెడ్డి, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు అనురాధ కిషన్‌రావు పరామర్శించారు. కాలు గాయం శస్త్ర చికిత్స ఏలా జరిగిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుంటావని మనోధైర్యం చెప్పారు. వారి వెంట గుడిపాటి నర్సయ్య, జిల్లా అధికార ప్రతినిధి నాగేశ్వర్‌రావు, రాజయ్య, శైలెందర్‌గౌడ్, కందుకూరి అంబేద్కర్, మైనార్టీ సెల్ నియోజకవర్గ చైర్మెన్ హాఫీజ్, పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేంత వరకు సమ్మె నిర్వహిస్తాం

తుర్కపల్లి ప్రభాతవార్త:

అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని తుర్కపల్లి మండల అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమ్మె 21వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించే పిఆర్సి లో అంగన్వాడీ టీచర్లను చేర్చాలని ముఖ్యమంత్రి నిర్ణయించడం సరియైన నిర్ణయం కాదని, పిఆర్సి కాదు, అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుని బేఖారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. అనంతరం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పుట్ట సునీత, భాగ్య, లావణ్య, శాంతి, సుమలత, జ్ఞానేశ్వరి, సత్య లక్ష్మి, కనక లక్ష్మి, బాలమణి, అనిత, భాగ్యలక్ష్మి, నారా భాగ్య, ఆయాలు అనిత, కవిత, రేణుక, సాహెబ్ బేగం, కమలమ్మ, నవ్యశ్రీ, రమ్య తదితరులు పాల్గొన్నారు.






## అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం అందజేస్తాం

తుర్కపల్లి ప్రభాతవార్త:

అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం వర్తింప చేస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జేఎం ఫంక్షన్ హాల్‌లో గహలక్ష్మి పథకం 282 మంది లబ్ధిదారులకు పట్టా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంలో ఇల్లులేని నిరుపేదలకు ప్రభుత్వం రూ.3లక్షలతో ఇండ్లను నిర్మించుకోవడానికి ఇట్టి పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిన్నపరెడ్డి నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ మహాదేవుని శ్రీనివాస్, ఎంపీటీసీలు పలుగుల నవీన్‌కుమార్, గిద్దె కరుణాకర్, కోమటిరెడ్డి సంతోష్, కోఆప్షన్ సభ్యుడు రహమత్ షరీఫ్, సర్పంచులు నాంసాని సత్యనారాయణ, సాగర్ల వాణి పరమేష్, కల్లూరి ప్రభాకర్ రెడ్డి, వెన్నకూచి రామ్మోహన్ శర్మ, నాగారం మహేందర్, ఇమ్మడి మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ట్యాంకర్‌పై నుండి పడి డ్రైవర్ మృతి

తుర్కపల్లి ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ట్యాంకర్‌పై నుండి పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం గొల్లగూడెంలో ఆదివారం చోటుచే సుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన దేశ పాండ్య బాల నరసింహ తన బంధువులు గొల్లగూడెం గ్రామంలో మరణించడంతో వారి దశదినకర్మకు వెళ్లి అక్కడ ట్రాక్టర్ ట్యాంకర్ నడుపుతుండగా ప్రమాదవశాత్తు ట్యాంకర్ కింద పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాఘవేందర్ గౌడ్ తెలిపారు.



## వాటర్ క్యాన్లకు మోసపోవద్దు

బొమ్మలరామారం ప్రభాతవార్త:

వాటర్ క్యాన్లకు మోసపోవద్దని, బీఆర్ఎస్ అభివృద్ధిని చూడాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని హాజీపురం మల్యాల మునీరాబాద్ సోలిపేట ప్యారారం చీకటి మామిడి గ్రామాల్లో రూ.16 కోట్ల 50 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కొరకు పరితపించే ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ రైతుబంధు, రైతు భీమా ఇచ్చిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. రైతును రాజులు చేయాలని ఉద్దేశంతోనే బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గూదె బాల నరసింహ, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుశంగుల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్ష సెక్రటరీ జనరల్ వెంకటేష్ గౌడ్, గుర్రాల లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుశంగుల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్ష సెక్రటరీ జనరల్ వెంకటేష్ గౌడ్, గుర్రాల లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామిరెడ్డి, సర్పంచులు మచ్చ వసంత శ్రీనివాస్ గౌడ్, పూడూరి నవీన్ గౌడ్, తిరుమల కవిత వెంకటేష్ గౌడ్, మాదిరెడ్డి హరికా లక్ష్మారెడ్డి, నోముల రమాదేవి రామ్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మైలారం రామకృష్ణ, నాయకులు ఉప్పల మహేందర్ రెడ్డి, బండి మహేష్ గౌడ్, గూడసింహారెడ్డి, కట్ట శ్రీకాంత్ గౌడ్, వంగ మధుసూదన్ రెడ్డి ఉప్పల నరసింహ రెడ్డి, బోసం కూర మల్లేష్, దంతపల్లి సత్తిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఉపేందర్, రాజేష్, రామస్వామి గౌడ్, మంకయ్య పలు గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాదగిరిగుట్టలో 2005-2006 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 18 ఏళ్ల తర్వాత అందరూ కలవడం చాలా ఆనందకరంగా ఉందని పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యాం సుందరి, షబీర బేగం, కళావతి, రేవతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కనకాల నరసింహ, గుజ్జ నరేష్, జ్యోతి, నాగలక్ష్మి, అండాలు, రాజేశ్వరి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



## తమ ఇంటితోపాటు పరిసరాల పట్ల శుభ్రత పాటించాలి



భువనగిరి ప్రభాతవార్త:

తమ ఇంటితోపాటు పరిసరాల పట్ల కూడా పరిశుభ్రత పాటించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి ప్రజలను కోరారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలలో భాగంగా ఆదివారం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి కోట వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, ప్రజలు ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండొచ్చని, ఎలాంటి వ్యాధులకు ఆస్కారం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఏ.ఆంజనేయులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత నర్రా రవికుమార్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అడిషనల్ డైరెక్టర్ జాన్ శ్యాంసన్, రాష్ట్ర టూరిజం శాఖ జనరల్ మేనేజర్ మొదటి మండడి ఉపేందర్‌రెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ నాగరెడ్డి, జిల్లా యువజన అధికారి ధనుంజయ్, వివేరా హోటల్‌ల యజమాని వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ మోజస్ రాజ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం స్వచ్ఛ తా మి సేవలో భాగంగా వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొని పరిసరాలను పరిశుభ్రపరిచారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించిన ఎడల దోమలు, ఈగలు నుండి వచ్చే భయంకరమైన వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు, డయేరియా, టైఫాయిడ్, జాండీస్ వంటి వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ నరసింహ, హెల్త్ సూపర్వైజర్ సుగుణ, ఆరోగ్య కార్యకర్తలు అంజయ్య, యకయ్య, అరుణ, ధన, నిర్మల, ఆశా కార్యకర్తలు జ్యోతి, ఐలమ్మ, ప్రమీల, మమత, స్వరాజ్యం, పుష్ప, లావణ్య, సునీత, పద్మ, అరుణ, లక్ష్మి, మంజుల, రమ, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు గ్రామపంచాయతీ స్వచ్ఛతత హి సేవా కార్యక్రమాలు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం ఆత్మకూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక గంట శ్రమదానం కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్, ఎంపీడీఓ యాదగిరి, ఎంపీఓ పద్మావతి, కార్యదర్శి ఆనంద్ కుమార్, మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, వార్డు సభ్యులు బొబ్బల అంజిరెడ్డి, బందారు సత్యనారాయణ, కోరే మల్లేశం, ఏపీఎం పక్కీరయ్య, బిల్ కలెక్టర్ సుదర్శన్, సీసీ వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు తుమ్మల నర్సిరెడ్డి, ఎద్దు వెంకటేశ్వర్లు, వివిబెలు నర్సింహ, శ్యామల స్వప్న, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విజ్ఞాన్ ఐఐటీ క్యాంపస్ విద్యార్థి మరికొండ గణేష్‌కు అభినందనలు

భువనగిరి ప్రభాతవార్త:

67వ జిల్లా స్థాయి పాఠశాలల క్రీడోత్సవాలలో జిల్లా కేంద్రంలోని విజ్ఞాన్ ఐఐటీ క్యాంపస్ విద్యార్థి మరికొండ గణేష్ అథ్లెటిక్స్ అండర్ 14 విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించి జోనల్ ఉమ్మడి జిల్లాకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం విజ్ఞాన్ విద్యాసంస్థలు చైర్మన్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి, కరస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం గణేష్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి మాట్లాడుతూ.. తమ క్యాంపస్ విద్యార్థి అథ్లెటిక్స్‌లో రాణించచడం సంతోషకరమని, గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో మెడల్స్ సాధించారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు.



## శ్రీ కృష్ణ యాదవ సంఘం కమిటీ ఎన్నిక

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులుశ్రీ కృష్ణ యాదవ సంఘం కమిటీ, యువజన సంఘం కమిటీని ఎన్నిక నిర్వహించారు. మండల అధ్యక్షులుగా రాజబోయిన యాదగిరి యాదవ్, ఉపాధ్యక్షులుగా బొంగు పుల్లయ్య యాదవ్, తొట్టి ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా వల్లాల నవీన్ యాదవ్, భీమేష్, యువజన విభాగం అధ్యక్షులుగా సిరబోయిన మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా వల్లాల బాల మల్లేష్, సలేంద్ర మల్లేష్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నరేష్, ప్రి రమేష్, సత్యనారాయణ శీల, బాలకృష్ణ, స్వామి, మల్లేష్, సురేష్, యాదవులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై అక్రమ కేసులు ఎత్తివేయాలని పాదయాత్ర చేస్తున్న అభిమానులు



**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 1 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసులు ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని కోరుతూ టిడిపి సీనియర్ నాయకుడు పాల్వాయి రమేష్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల నుండి గోపాలపురం ఆంజనేయస్వామి దేవాలయం వరకు ఆదివారం పాదయాత్ర నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పాదయాత్రను నేరేడుచర్లలోని ప్రధాన కూడలిలో గల శ్రీకోదండరామస్వామి దేవాలయం వద్ద పూజలు చేసి ప్రారంభించారు. పాదయాత్ర మార్గమధ్యలో గరిడేపల్లిలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి. రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాయినిగూడెం నుండి నేరేడుచర్లకు చెందిన మహిళలు పాదయాత్రలో అధికసంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ పాదయాత్రలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య, పొనుగోటి జంగారావు, చంద్రబాబు అబిమానులు నిమ్మగడ్డ సుబ్బారావు, ఏనుగంటి పుల్లయ్య, వెంగళరావు, నాగభూషణం, చిట్టిబాబు, మాదవరావు, మోహన్‌రావు, కిషోర్, అనిల్, మాల్యాద్రి, నరేందర్, నవీన్, ఆదినారాయణ, లక్ష్మణ్, క్రాంతికుమార్, శ్రీనివాసరావు, ప్రదీప్తి, రమణమ్మ, అన్నపూర్ణ చౌదరి, లక్ష్మి, తిరుపతమ్మ, పద్మ, నాగవేణి, రమా, సుజాత, సంగీత, సత్యవతి, రాధ, జ్యోతి, మంగ, విజయ, రమాదేవి, రాజేశ్వరిలు పాల్గొన్నారు. గరిడేపల్లి, హుజూర్‌నగర్‌టౌన్, హుజూర్‌నగర్ మండలం, మఠంపల్లి, చింతలపాలెం మండలాలకు చెందిన నాయకులు పి.లింగారెడ్డి, ఎన్.అంజయ్య, షేక్ అలీ, ఆర్.వి.లింగయ్య, బెల్లంకొండ గోవిందు పాదయాత్రకు సంఘీభావం

## స్వయంభు శివలింగమును దర్శించుకున్న కోర్టు జడ్జిలు



**మేళ్ళచెరువు అక్టోబర్ 1 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమును ఆదివారం హైద్రాబాద్ మల్కాజ్‌గిరి కోర్టు సబ్ జడ్జి మహేష్‌నాథ్, హుజూర్‌నగర్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ దంపతులు దర్శించుకున్నారు. మహన్యాసపూర్వకరుద్రాభిషేకములు, పంచామృతాభిషేకములు, విశేష అర్చన కార్యక్రమాలను గొత్ర నామాలతో జరిపించుకున్నారు. ఆలయ విశిష్టతను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆలయ మర్యాదలతో న్యాయమూర్తులను ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ వర్రా వెంకటరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, సీత, నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం



**తుంగతుర్తి 01 ప్రభాతవార్త**

కార్మిక సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి కార్మిక సంక్షేమమే ధ్యేయంగా కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని బిఆర్‌ఎస్‌కెవి నియోజకవర్గ బాధ్యులు గౌడిచర్ల సత్యనారాయణగౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో బిఆర్‌ఎస్‌కెవి ఆధ్వర్యంలో నిర్వహించిన తుంగతుర్తి మండల భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు గాని గత నాయకులు గాని ఈ కార్మిక రంగాన్ని కార్మిక సంక్షేమాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని కానీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ వచ్చిన తర్వాత అసంఘటితంగా ఉన్న ఈ కార్మిక రంగాన్ని సంఘటితం చేసి కార్మిక సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి సారించి కార్మిక సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ భీమా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. నిరుపేదలైన భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను, డ్రైవర్స్‌కు డ్రైవర్స్ ఇన్సూరెన్స్ అందజేస్తున్న గొప్ప నాయకుడు ఎమ్మెల్యేనని అన్నారు. నియోజకవర్గంలో యావత్ కార్మిక రంగానికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. అనంతరం మాజీ మార్కెట్ చైర్మెన్ పులుసు యాదగిరిగౌడ్ జన్మదిన వేడుకలు కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కూరపాటి సోమేష్, గడ్డం సోమేష్, భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు బొంకూరి శ్రీను, ప్రధాన కార్యదర్శి కొడిదల వెంకన్న, మల్లెపాక రాములు, రాజీవ్, రామచంద్రు, వీరస్వామి, ముత్తయ్య, రమణమ్మ, సాయమ్మ, జయమ్మ, ఇరునాయక్, గుడిపాటి సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రూ.3 లక్షల విరాళం అందజేత

**కొండమల్లేపల్లి 01 ప్రభాతవార్త**

మండలంలోని చింతకుంట్ల గ్రామంలోని కొర్ర తండాలో నూతనంగా నిర్మిస్తున్న హింగ్లా దేవాలయం నిర్మాణానికి రూ.3 లక్షల నూట పదహారు విరాళం ఆదివాసి జాతీయ కో ఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ ఆదివారం పూజారి లక్కిరాం నాయక్, బావోజీ ఖండ్యా నాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని అన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొర్ర రమేష్, నాను నాయక్, హతిరాం నాయక్, శంకర్ నాయక్, మాన్య నాయక్, నరేందర్ నాయక్, లోక్యా నాయక్, దస్రు నాయక్, నీలందర్, భీంసింగ్, శంకర్, నవీన్ మాత్రు, భాషా నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

**కొండమల్లేపల్లి 01 ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం స్వచ్చత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జెబి హాల్స్‌లో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది అందరు కలిసి శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షకాలం కావడంతో వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తుంచుకోని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం చేయవద్దని రోడ్లు, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో దోమలు రాకుండా ఇండ్ల మధ్య మురుగునీరు నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో బ్లీచింగ్ పౌడర్, పరిసరాల్లో దోమలు రాకుండా ఫాగింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎలిమినేటి సాయి, పెద్దిశెట్టి సత్యం, వెంకటయ్య, శ్రీను, గిరి, శేఖర్, జనార్ధన్, కో ఆప్షన్ మెంబర్ దాచేపల్లి నరేందర్, పంచాయతీ కార్యదర్శి వీరబాబు, సిబ్బంది ప్రవీణ్, పొట్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.




## 108 అంబులెన్స్‌లో తల్లి ప్రసవం, తల్లి, బిడ్డ క్షేమం

**మోతె, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కూడలి గ్రామానికి చెందిన నిండు గర్భిణీ మౌనిక(23)ను ఆదివారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో కూడలి గ్రామం నుండి సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్‌లోనే తల్లి శిశువుకు జన్మనిచ్చింది. తల్లి, శిశువు క్షేమంగా ఉన్నారని మెరుగైన వైద్య చికిత్స కోసం సిబ్బంది సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా 108 సిబ్బందిని కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు అభినందించారు.

## పరిశుభ్రత ఆరోగ్యాన్నిస్తుంది: చైర్మన్

**ఆలేరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**



పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య స్పష్టం చేశారు. ఆదివారం పట్టణ కేంద్రంలో మెయిన్‌రోడ్డు ఆవరణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలు పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది కార్మికులు వివికేలు స్తానిక ఎస్‌బీఐ బ్యాంకు సిబ్బంది, నాయకులు ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ విద్యార్థులు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలి

**ఆలేరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**




ఎన్‌సీసీ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్ అన్నారు. ఆదివారం జెడ్‌పీటీహెచ్‌ఎస్ ఆలేరు ఎన్‌సీసీ కేడెట్‌లు స్వచ్ఛ భారత్ అభియాన్, స్వచ్ఛ పక్వాడాలో బాగంగా స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ భారత్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టామని, విద్యార్థులందరూ కూడా తమతమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా తమ పట్టణం, తమ రాష్ట్రం, దేశం స్వచ్ఛంగా తయారవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యయులు మంద సోమరాజు, కాడెట్లు శ్రీ జశ్విని, భాను, ప్రీతి, మానస, హఫీజ్, సంగీత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్‌ఫో పోస్టర్ ఆవిష్కరణ

*తిరుమలగిరి 01 ప్రభాతవార్త*

ఈ నెల 6,7,8 తేదీలలో హైదరాబాదులో జరిగే ఫోటో ఎక్స్‌ఫోను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లాలు కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఫోటో ఎక్స్‌ఫో పోస్టరును ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరు రాబోయే తరాలకు ఫోటోగ్రఫీ గొప్పతనాన్ని వివరించాలని కోరారు. ఫోటోగ్రాఫర్లను అన్ని రంగాల్లో ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సమాజంలో పెరుగుతున్న టెక్నాలజీతో పోటీ పడుతూ ఫోటోగ్రాఫర్లు కొత్తదనం నేర్చుకోవాలని ఫోటోగ్రఫీ అనేది చెరిగిపోని ఒక మధుర జ్ఞాపకాలు అని అలాంటి వృత్తిలో మనం ఉంటూ మన వృత్తిని మనం గౌరవించుకుంటూ దినదినంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఫోటోగ్రఫీలో రోజురోజుకు కొత్తదనాన్ని నేర్చుకోవాలనే ఉద్దేశంతో ఫోటో ఎక్స్‌ఫో లాంటి ఎగ్జిబిషన్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో అందరు పాల్గొని కొత్తదనం నేర్చుకోవాలని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి, జిల్లా కోశాధికారి లాలు, జిల్లా ప్రచార కార్యదర్శి నాగేష్, మండల అధ్యక్షులు వేణు, ప్రధాన కార్యదర్శి నరేష్, కోశాధికారి శ్యామ్, ఉపాధ్యక్షులు సాయి, రమేష్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు సురుగురు శ్రీనివాస్, కిష్టునాయక్, సుధీర్, భాస్కర్, గంగాధర్, పరుశరాం, అశోక్, రమేష్, అజ్జు, వెంకట్, సురేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు జరిగే కాంగ్రెస్ పార్టీ బైక్ ర్యాలీని జయప్రదం చేయాలి

*వలిగొండ ప్రభాతవార్త:*

సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎల్లమ్మ గుడి నుండి గాంధీ విగ్రహం వద్దకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బైక్ ర్యాలీని భువనగిరి నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర నాయకులు కొమ్మ అనిల్‌కుమార్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక ఆయన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డులను భోనగిరిలో జరిగే బైక్ ర్యాలీ గాంధీజి విగ్రహం సాక్షిగా ఇంటింటికి గ్యారెంటీ కార్డు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమేష్ రాజు, పాశం సత్తిరెడ్డి, కిష్టయ్య, బద్దం సంజీవరెడ్డి, బొల్ల శ్రీనివాస్, పాశం స్వామి పాల్గొన్నారు.



## ఏక్ తారిక్, ఏక్ గంట, ఏక్ సాత్

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

సీడీఎంఏ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏసీ సూచనల మేరకు యాదాద్రి మున్సిపల్ కేంద్రంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 10 గంటలకు ఏక్ తారిక్, ఏక్ గంట, ఏక్ సాత్ కార్యక్రమాన్ని యాదగిరిగుట్ట పట్టణంలో 5 చోట్ల నిర్వహించడం జరిగింది. యాదగిరిగుట్ట మెయిన్ రోడ్డు ఇరువైపులా, స్వామివారి పాదాల వద్ద, బస్ స్టాండ్ ఈరు ప్రక్కల స్వచ్ఛత కార్యక్రమాన్ని చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్ ప్రారంభించి మాట్లాడుతూ.. మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తను రోడ్ల మీద, కాలనీలలో వేయకుండా మున్సిపాలిటీ చెత్త బండిలో మాత్రమే వేయాలని, బస్ స్టాండులో వివరించారు. అక్కడ ఉన్న మహిళలతో, పిల్లలతో కలిసి శ్రమదానం చేసి, ఆ బస్‌స్టాండ్ పరిసరాలని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలకృష్ణ, ఎస్ఐ కిరణ్‌బాబు, జూనియర్ అసిస్టెంట్స్, ఆపీలు, మున్సిపల్ స్టాఫ్, మున్సిపాల్ పారిశుధ్య సిబ్బంది, వార్డు ఆఫీసర్స్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా మోర్చా బలోపేతానికి నడుం బిగించింది

*రాజాపేట ప్రభాతవార్త:*



మహిళా మోర్చా బలోపేతానికి నడుం బిగించినట్లు బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాధురి చంద్ర, మండల అధ్యక్షురాలు బూరుగు రాణి రాంరెడ్డిలు తెలిపారు. ఆదివారం విలేఖరులతో వారు మాట్లాడుతూ.. మహిళ మోర్చా బలోపేతం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇస్తున్న అనేక పథకాలను ప్రతి గ్రామానికి చేరవేస్తూ అక్కడ ఉన్న మహిళలను చైతన్య పరుస్తూ గ్రామ కమిటీలను బలోపేతం చేస్తున్నట్లు వివరించారు. మండలంలో మిగిలి ఉన్న ఇంకొన్ని గ్రామాలలో కూడా కమిటీలను పూర్తి చేసి బీజేపీ మహిళా మోర్చా సత్తా చాటుతామని వారిరువురూ సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం బసంతపురం గ్రామంలో మెండు భగవాన్ రెడ్డి సమక్షంలో గ్రామ కమిటీ పూర్తి చేసి గ్రామ అధ్యక్షురాలిగా వడ్లకొండ పూలమ్మ, ప్రధాన కార్యదర్శిగా రాములమ్మ, ఉపాధ్యక్షురాలిగా గుండ్లపల్లి అరుణ, కార్యదర్శిగా కాసోజు వినోద, జంగిడి బుచ్చమ్మ, సభ్యులుగా వెంకటమ్మ, స్వరూప, సత్యలక్ష్మిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా మండల ఉపాధ్యక్షురాలు ఐరేని కనకమ్మ, కార్యదర్శి బూరుగు మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెక్కులు అందించిన ఎమ్మెల్యే పైళ్ళ

*వలిగొండ ప్రభాతవార్త:*



విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన దంపతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెక్కులను ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి అందించారు. మండలంలోని నాగారం గ్రామంలో ఇటీవల వ్యవసాయ పొలంలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన బండ అయ్యా జంగమ్మ దంపతులకు విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన ఎక్స్‌గ్రేషియా చెక్కులను ఆదివారం భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మొగిలి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు బర్ల నాగార్జున, ఎండి.సలీం, మైసొల్లు సత్యం, వలిగొండ ఎంపీటీసీ పలుసం రమేష్, బుడిగే చందు తదితరులు పాల్గొన్నారు.

## పభుత్వ పాఠశాలల్లో శ్రమదానం

*గుండాల ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, స్థానిక పిహెచ్‌సి ఆవరణలో స్వచ్ఛత హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రమ దానం కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండలంఒలని మరిపడగ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, యువకులు, స్వచ్ఛంధ సంస్థలు అధికార యంత్రాంగం సమిష్టిగా శ్రమదానం కార్యక్రమం చేసి వీధులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసు, ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ బొంగు శ్రీశైలం, సంఘీ అలివేలు, వెంకటాద్రి, కుంచాల సుశీల అంజిరెడ్డి, పొన్నగాని మహేష్, కొర్న నరేష్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి.షర్ఫుద్దీన్, సర్పంచ్‌లు చిందం వరలక్ష్మి ప్రకాష్, దుంపల శ్రీనివాస్, పందుల రేఖ, దార సైదులు, పాల అబ్బులు, గోపాల్ దాసు బిక్షమమ్మ, పిట్టల హేమలత, పూర్ణ చందర్, రావుల మల్లేశం, మలిపెద్ది మాధవి, ఏలూరు రామ్‌రెడ్డి, బండారి సంధ్య, గూడుపేంద్ర, సంగి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు కేటాయించాలి

*రాజాపేట ప్రభాతవార్త:*



ప్రభుత్వం కేటాయిస్తున్న దళిత, బీసీ, మైనార్టీ బంధు, గృహలక్ష్మీ పథకాలను అర్హులైన వారందరికీ ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రాజాపేటలో సీపీఎం మండల జనరల్ బాడీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా సంక్షేమ పథకాలను అందజేయడంలో అధికారుల నిర్లక్ష్యాన్ని విడనాడాలి అని అన్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామసభల ద్వారా ఎంపిక చేసి ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి పోశెట్టి, మండల కార్యదర్శి బబ్బురి, నాయకులు కటికల రామచంద్రం, పబ్బోజు రాధమ్మ, నర్సిరెడ్డి, డప్పు రాజు, పెంట సత్యం, భిమనపల్లి విజయలక్ష్మి, కృష్ణవేని, నమిలే పురుషోత్తం, బతెం నరసమ్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్లు అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినప్పుడే సమ్మె విరమిస్తాం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ ఆఫీస్ ముందు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అందరూ కూడా ఆదివారం 21వ రోజు సమ్మె నిర్వహించారు. సమ్మె ప్రారంభించి 21 రోజులు అవుతున్న ప్రభుత్వం ఎలాంటి హామీలు ఇవ్వట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు స్వప్న మాట్లాడుతూ.. సమ్మెను కొనసాగిస్తున్నప్పటికిని ప్రభుత్వం ఎలాంటి ఖచ్చితమైన హామీలు ఇవ్వట్లేదని, డిమాండ్స్ అన్ని జీవోలతో సహా వచ్చినప్పుడే ఈ సమ్మెను విరమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## సరూర్ నగర్ స్టేడియంకు తరలిన మోత్కూరు వైశ్యులు

*మోత్కూర్ ప్రభాతవార్త:*

వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో జరుగు వైశ్యగర్జనకు సభకు మోత్కూర్ వైశ్య సంఘం అధ్యక్షులు మొగుళ్లపల్లి సోమయ్య, గౌరవ అధ్యక్షులు సోమ వెంకటేశ్వర్లు, సంఘం నాయకులు బుక్క విశ్వనాథం, బుస్సా శ్రీనివాస్, గుండా రాములు, గౌరు చంద్ర శేఖర్, వీరవెల్లి ప్రవీణ్‌కుమార్, గౌరు సత్యనారాయణ, గౌరు శ్రీనివాస్, మిట్టపల్లి నాగేష్, రాపాక శంకర్, కిరణ్‌కుమార్, సోమ అశోక్, సోమ హరికృష్ణ, మురారి శెట్టి శ్రీధర్, సోమ కార్తీక్, సోమ మణి తదితరులు బయలుదేరుతున్నారు.

# పూర్తి స్థాయిలో సమస్యలు పరిష్కరించాలి

### ... అంగన్వాడీ ఉద్యోగుల ధర్నా

*మర్రిగూడ,1అక్టోబర్,ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లు,హెల్పర్స్‌ల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించాలని యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మర్రిగూడ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు గత 21రోజులగా అంగన్వాడీ ఉద్యోగులు ప్రభుత్వ తమ సమస్యలు పరిష్కరించాలంటూ సమ్మె చేస్తున్నారు. సమ్మెలో భాగంగా ఆదివారం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీసవేతనం 26వేల రూపాయలు, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగభద్రత, ప్రమాదభీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటి తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమానపనికి సమాన వేతనం, బిఎల్వో డ్యూటీలు రద్దు చేయాలని అన్నారు. తమ న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించడంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగుల సంఘం



మండల నాయకురాలు కాకులవరం రజిత, బొబ్బలి శోభారాణి, చిట్యాల సువర్ణ, రాపోలు విజయశ్రీ, విఘ్నేశ్వరి, సిల్వేరు లక్ష్మి,శారద,లక్ష్మి, ఉడుతల లక్ష్మి, రూపావత్ సుగుణ, అనంతలక్ష్మి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి లభించిన గొప్ప బహుమతి భగవద్గీత

### ...లింగంపల్లి చంద్రకాంత్

*చింతపల్లి ,1అక్టోబర్,ప్రభాతవార్త:*

ప్రపంచానికి కొన్ని వేల ఏళ్ల క్రితమే లభించిన గొప్ప బహుమతి భగవద్గీత అని హిందూ ధర్మపరిరక్షణ సమితి సభ్యులు లింగంపల్లి చంద్రప్రకాష్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరేజేశ్వర ఆలయ ప్రాంగణంలో హనుమాన్ చాలీసా పారాయాణ కార్యక్రమంలో భాగంగా ప్రతి హిందూ గడపన భగవద్గీతపారాయణం జరపాలనే ఆకాంక్షతో ఆదివారం సుమారు 500ల శ్రీమద్భగద్గీత గ్రంథాలను ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా చంద్రకాంత్ మాట్లాడుతూ భగవద్గీత భారతీయుల వారసత్వ సంపద అని అన్నారు. అన్ని సమస్యలకు పరిష్కారం గీతలో ఉందని ఇప్పటికే వివిద దేశాలలోని ప్రజలు భగవద్గీతను తమ జీవితానికి అన్వయించుకుని ఉత్తమమైన ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. కార్పోరేట్ సంస్థలు సైతంతమ ఉద్యోగులకు వ్యక్తిత్వ వికాసం కోసం భగవద్గీతను



బోధిస్తున్నారని ,అలాంటి గొప్ప గ్రంధాన్ని చదివి ప్రతి ఒక్కరూ తమ జీవితాలను ఉత్తమంగా తీర్చి దిద్దుకుంటూ ధర్మం కోసం నిలబడాలని అన్నారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ , భజరంగ్‌దళ్ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, హిందూ బంధువులు, విశ్వహిందూ పరిషత్ , భజరంగ్‌దళ్ నాయకులు పాల్గొన్నారు.

# కళ్లకు గంతలు కట్టుకుని ఆశాల వినూత్న నిరసన

*మర్రిగూడ,1అక్టోబర్,ప్రభాతవార్త:*

మండలంలో ఆశావర్కర్లు నిర్వహిస్తున్న సమ్మెభాగంగా ఆదివారం ఏడవరోజు మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయం ముందు గంతలు కట్టుకుని రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలిపారు.వారి న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని మర్రిగూడ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చౌక్ వద్ద గత 6రోజులుగా సమ్మె చేస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాటాడుతూ ఆశాలకు ఎఎన్ఎంలుగా, జిఎన్ఎంలుగా ప్రమోషన్లు, 18వేలుగా ఫిక్స్ వేతనం, పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగభద్రత,హెల్త్ కార్డులు, ప్రమాద భీమా 5లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5లక్షలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నింటిని ఆశాలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా వెయిటేజ్ మార్కులు నిర్ణయించాలని, పారితోషికం లేని అదనపు పనులు చేయించవద్దని కోరారు.తమ న్యాయమైన డిమాండ్‌లు



పరిష్క రించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్య యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ, జంపాల వసంత, ఏర్పుల పద్మ, భీమనపల్లి అరుణ, పందుల పద్మ, కాలం సుజాత, జాజాల అనిత, బుసిరెడ్డి ధనమ్మ, పల్లె కంసల్య, పొనుగోటి సునీత, కోయ మంజుల,ఆయిల్ కలమ్మ, సైదాబేగం తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ కలలు గన్న గ్రామస్వరాజ్యం సాధించాలి

*నిడమనూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త*

జాతిపిత మహాత్మ గాంధీజి కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సర్పంచ్ మీరెడ్డి పుష్పలత పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని నర్సింహులగూడెంలో గ్రామ స్వరాజ్యం - పారిశుద్యం కార్యక్రమంలో భాగంగా కంప చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించారు. గ్రామంలోని వీధులను శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు గ్రామపంచాయితీ కార్యదర్శి మధుసూదన్, కుందూరు లక్ష్మారెడ్డి, సత్యనారాయణరెడ్డి, అనుముల నరేష్, కోటేశ్వర్‌రెడ్డి, యర్రబెల్లి వెంకన్న, చిలక వెంకటరెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ప్రపంచ వృద్దుల దినోత్సవం

*నిడమనూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త*



ప్రపంచ వృద్దుల దినోత్సవాన్ని ఆదివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ప్రపంచ వృద్దుల దినోత్సవం సందర్బంగా తహసీల్దార్ కృష్ణయ్య వృద్దులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సునీత, శివయ్య, గంధి నారాయణ, మారయ్య, రాములు, రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా 75 స ంవత్సరాలు ని ండిన వృద్దులను ఘనంగా సన్మానించారు.




# వైద్య శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### .... కొత్తపాటి సతీష్

*చండూరు,1అక్టోబర్,ప్రభాతవార్త:*



ఉచిత వైద్య శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లైన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపాటి సతీష్ అన్నారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చండూరు లైన్ క్లబ్, రివర్ నిమ్స్ నల్లగొండవారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులతో వివిద వ్యాధులు ప్రబలుతున్నాయని ఈ నేపథ్యంలో స్వచ్ఛంధ సేవా సంస్థలు ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వైద్యశిభిరంలో ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో పలువురు యువకులు పాల్గొని రక్తదానం చేశారని అన్నారు.వైద్య శిభిరంలో బిపి.షుగర్, ఈసిజి, థైరాయిడ్ తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారని ఈ సందర్భంగా క్యాంపు నిర్వాహకులను కొనియాడారు.ఈ కార్యక్రమంలో రివర్ నిమ్స్ డాక్టర్లు రవీందర్‌రెడ్డి, పాల్వాయి వెంకట్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, గౌతంరెడ్డి, పావన్‌తేజ్ రాఘవేందర్‌రెడ్డి,కీర్తి లయన్స్‌క్లబ్ సభ్యులు సంగు జానయ్య, ఏనుగు వెంకట్‌రెడ్డి, గంజి యాదగిరి, చిలుకూరి శ్రీనివాసులు , లవకుమార్,జగదీశ్వర్, అన్నెపర్తి యాదగిరి, ప్రజలు పాల్గొన్నారు.

# డాన్‌బోస్కో కళాశాలలో స్పోర్ట్స్ అకాడమి

### ...ప్రారంభించిన ఫాదర్ బాలశౌరిరెడ్డి

*చండూరు,1అక్టోబర్,ప్రభాతవార్త:*



చండూరు పట్టణంలోగల డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో ఆదివారం ఫాదర్ బాలశౌరి స్పోర్ట్స్ అకాడమిని ప్రారంభించారు. కళా శాలలో జాతీయ అంతర్జాతీయ స్పోర్ట్స్‌కు సంబందించిన విషయా లలో శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఫాదర్ బాలశౌరి మాట్లాడుతూ చండూరు మండల ప్రజలే కాకుండా పరిసర ప్రాంత విద్యార్థులు యువకులు తమ కళాశాలలో ఇస్తున్న ఉచిత ట్రైనింగ్‌లో శిక్షణ పొందవచ్చని అన్నారు. నేటి యువత విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని క్రీడా పోటీలలో పాల్గొని అంతర్జాతీయ స్థాయిలో ఆడేలా నైపుణ్యం సంపాందించుకోవాలని కోరారు. క్రీడల ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చని అన్నారు.ఈ అకాడమి ద్వారా వాలీబాల్, క్రికెట్, టేబుల్ టెన్నిస్,త్రోబాల్, కోకో,అథ్లెటిక్స్,కరాటే తదితర క్రీడలలో అనుభవం గల కోచ్‌లు ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ క్రీడలలో 4వ తరగతి విద్యార్థులనుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులు ఉచితంగా శిక్షణ పొందవచ్చున్నారు.

# విచారణ ముగిసేనా ..?

- రుణాలు వసూలు, మంజూరు చేయడంలో అలసత్వం
- పోలీసు స్టేషన్‌కు చేరిన సొసైటీ పంచాయతీ

# రైతులకు న్యాయం జరిగేనా ..?

**అనంతగిరి అక్టోబర్ 01, ప్రభాతవార్త :** ఉమ్మడి నడిగూడెం మండలంలో వాయిల సింగవరం తెల్లబెల్లి గ్రామాలకు చెందిన రైతులందరు సహకారంతో, సమన్వయంతో 1939వ సంవత్సరంలో ఏర్పాటు చేసుకున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి అవినీతి చీడ ముసుగు వేసిందని రెండు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఏనాడూ లేని విధంగా పాలకవర్గం రద్దు కావడం ఇందుకు నిదర్శనం అని చర్చించుకుంటున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అవినీతికి పాల్పడిన మాజీ సెక్రటరి గురించి పలుమార్లు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయగా అధికారులు చివరకు 51 కమీషన్‌కు విచారణ నిమిత్తం గత సంవత్సరం అక్టోబర్‌లో ఏర్పాటు చేశారని, కమిషన్ ఏర్పాటు చేసి సంవత్సరం అవుతున్నప్పటికి ఎలాంటి పురోగతి లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం తెల్లబల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి ప్రత్యేక అధికారిగా పనిచేస్తున్న అధికారిని గతంలో సంఘానికి ఆడిటర్‌గా వచ్చారని, సరైన రీతిలో ఆడిట్ నిర్వహించకపోవడం వలన అవినీతి అక్రమాలు బయటకు రాలేదని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం కూడా సంఘంలో జరిగిన అవినీతిని ప్రత్యేక అధికారిని ప్రశ్నించగా 51 కమీషన్ విచారణ చేస్తుందని దాట వేసుకుంటూ వెళ్తున్నారరని రైతులు చెప్పుకుంటున్నారు. చుట్టుపక్కల అన్ని సొసైటీలలో స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలను మంజూరు చేస్తూ ఉంటే నేటికి కూడా సన్నచిన్న కారు రైతులు తెల్లబల్లి సొసైటీ నుండి రుణాలు పొందే పరిస్థితి లేకుండా పోయిందని ఆందోళణ వ్యక్తం చేస్తున్నారు. పాలకవర్గం రద్దు కావడంతో ప్రత్యేక అధికారి పాలన వచ్చినప్పటికి రుణాల మంజూరులో ఎలాంటి పురోగతి లేదని పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా గతంలో పనిచేసిన సెక్రటరి సొసైటీ ముఖం కూడా తెలియని రైతుల పేరిట రుణాలు మంజూరు చేసినట్లు చూపించి నిధులను మాయ చేసినట్లు రుణాలు పొందని రైతులు లభోధిభోమంటున్నారు. సుమారు 1200ల మంది ఖాతాదారులు ఉన్న సొసైటీలో అక్రమాలు జరిగాయని అధికారి అవినీతికి పాల్పడి నిధులు దుర్వినియోగం చేశారని లిఖితపూర్వకంగా ఫిర్యాదు ఇచ్చినప్పటికి గత సంవత్సరం నుండి కాలయాపన చేస్తున్నారే తప్ప ఎలాంటి పురోగతి లేదని ఫలితం శూన్యమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నూతన పంచాయతీకి తెరలేపిన రుణమాఫీ రుణాలతో సొసైటీతో సంబంధం లేని రైతుల పేరిట రుణాలు మంజూరు చేయడం, చనిపోయిన వారి పేరుతో రుణమాఫీ జరిగిన నిధులతో అక్రమాలకు పాల్పడి నిరక్షరాస్యులైన సుమారు 120 మంది రైతులను అప్పుల ఊబిలోకి నెట్టినట్లు చెప్పుకుంటున్నారు. అప్పులు తీసుకుని రైతులు ఆందోళనలో ఉండి ఎప్పుడు ఏ నోటీసు అందుతుందో అని భయంతో ఉంటున్నారు. సుదీర్ఘకాలం పనిచేసిన సెక్రటరిని నమ్మినందుకు నట్టేట ముంచాడని రుణమాఫీ పథకాన్ని ఆసరగా చేసుకుని సొసైటీలో కంచె చేను మేస్తే కాచేది ఎవరన్నా సామేతను నిజం చేసినట్లు చెప్పుకుంటున్నారు. మాజీ సెక్రటరిపై ఫిర్యాదు చేసినప్పటికి అధికారులు సరైన సమయంలో స్పందించకపోవడం వలన అదే సెక్రటరి పాలక వర్గంపై, రైతులపై ఎదురుదాడికి దిగి ఏమి చేసుకుంటారో చేసుకోండి అని జులుం విధిలిస్తున్నాడని సొసైటీ మాజీ డైరెక్టర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పటేల్ పట్వారీ నా పట్టు అన్న విధంగా మాజీ సెక్రటరి వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.



### -రుణాలు వసూలు - మంజూరు చేయడంలో అలసత్వం

ఇష్టానుసారంగా రుణాలు మంజూరు చేసిన సిబ్బంది రుణాలను వసూలు చేయడంలో అలసత్వం వహిస్తున్నారని నేటికి 30 నుండి 40 శాతం వసూలు కాలేదని సిబ్బంది చెప్పడం సిబ్బంది పనితీరుకు నిదర్శనం అని రైతులు విమర్శిస్తున్నారు. దీని వలన నూతనంగా రుణాలు పొందే వారికి ఇబ్బందికరంగా మారిందని తక్కువ వడ్డీతో పొందే రుణాలు రాకపోవడంతో అధిక వడ్డీని అప్పులు తెచ్చుకుని పంటలు పండిస్తే చివరకు సరైన దిగుబడి రాక తక్కువ ధరకు పండిన పంటను అమ్ముకోవడం వలన నష్టాల పాలై ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆరోపిస్తున్నారు.

### పోలీసు స్టేషన్‌కు చేరిన సొసైటీ పంచాయతీ

సొసైటీతో ఎలాంటి సంబంధం లేని రైతుల పేరుతో రుణాలు ఉండడం వారి పేరుతో రుణమాఫీ రావడం రుణాలతో ఎలాంటి సంబంధం లేని రైతులకు రుణమాఫీ పోను మిగిలిన డబ్బులు చెల్లించాలని సిబ్బంది నోటీసులు జారీ చేయడంతో అయోమయానికి గురి అయిన రైతులు ఉన్నతాధికారులను సంప్రదించగా మాకు సంబంధం లేదని ఉన్నతాధికారులు సమాధానం చెప్పడంతో దిక్కు తోచని పరిస్థితుల్లో రైతులు మాజీ సెక్రటరిపై నడిగూడెం అనంతగిరి పోలీసు స్టేషన్‌లలో ఫిర్యాదు చేసినట్లు రైతులు చెబుతున్నారు. పోలీసు స్టేషన్‌లో రైతులకు ఎలాంటి న్యాయం జరుగుతుందో చూడాలని పలువురు చర్చించుకుంటున్నారు.

### డీసీవో వివరణ

ఇట్టి విషయమై డీసీవో శ్రీధర్‌ను వివరణ కోరగా 51 కమీషన్ విచారణ ఐదు, ఆరు రోజులలో పూర్తి అవుతుందని సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

# ఎంపి కోమటిరెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే వీరేశం

**చిట్యాల, అక్టోబర్ 01, ప్రభాతవార్త:** భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని నకిరేకల్ మాజీ శాసన సభ్యులు వేముల వీరేశం హైద్రాబాద్‌లోని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ నాయకులు చిట్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు ఎద్దుల హరికృష్ణ, ఎరుపుల పరమేష్, దేశపాక రాజేష్, నూతి సైదులు, శ్రీశైలం, కోసనం అశోక్, జిట్ట భిక్షం, మెట్టు మనోహర్, బెల్లం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



# మరోసారి ఆశీర్వదించండి ...
# మరింత అభివృద్ధి చేస్తా



- బిఆర్ఎస్ ఆధ్వర్యంలోనే అభివృద్ధి సాధ్యం
- విలేకరుల సమావేశంలో ఎంఎల్ఏ కంచర్ల భూపాల్‌రెడ్డి

**నల్లగొండటౌన్ అక్టోబర్ 1 ప్రభాతవార్త :** నల్లగొండ ఎంఎల్ఏగా మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని నల్లగొండ ఎంఎల్ఏ కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సోమవారం జిల్లా కేంద్రంలో పురపాలక శాఖ మంత్రి కెటి.రామారావు, విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి పర్యటిస్తారని తెలిపారు. ఐటి హబ్‌తోపాటు రూ.913 కోట్ల అభివృద్ధి పనులు మంత్రులు ప్రారంబిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కృషితో నల్లగొండ నియోజకవర్గం ఊహకందనిదన్నారు. నల్లగొండ గడ్డపై గులాబి జెండా ఎగిరిన తర్వాతనే అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. గతంలో ఇక్కడ గెలిచిన ఎంఎల్ఏ ఐటి హబ్, మెడికల్ కాలేజీ తెస్తానని ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. నేను గెలిచిన తర్వాత నల్లగొండలో ఐటి హబ్, మెడికల్ కాలేజీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, 24 గంటల భగీరథ తాగునీటి పైప్‌లైన్లను అన్ని పూర్తి చేసి రూ.36 కోట్లతో ఎన్‌జి కాలేజీని నిర్మిస్తున్నానని తెలిపారు. రూ.110 కోట్లతో మెడికల్ కాలేజీ భవన నిర్మాణం, నల్లగొండ నలువైపులా రోడ్లను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కూడా ప్రారంభం జరుగుతుందన్నారు. రూ.234 కోట్లతో ఉదయసముద్రం, కేబుల్ బ్రిడ్జి, ఆలయాల అభివృద్ధి, కళాభారతి నిర్మాణంనకు మంత్రుల చేతుల మీదుగా శంకుస్థాపనలు జరుగుతాయని తెలిపారు. నల్లగొండ హబ్ ఏర్పాటుతోయువత ఆనందోత్సాహాలతో ఉన్నారన్నారు. గ్రామీణ యువతకు ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్‌జి కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన నల్లగొండ ప్రగతినివేదన సభలో మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి నల్లగొండ గడ్డపై గులాబి జెండా ఎగరవేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ పంకజ్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, రాష్ట్ర నాయకులు కటికం సత్తయ్యగౌడ్, నిరంజన్ వలి, మాలె శరణ్యారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు దేప వెంకటరెడ్డి కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

